*Issued on 16-2-'59*

**Volume XIX**

**No. 4**

**27th November, 1958.**
**( Thursday )**

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

---

CONTENTS


| | Pages |
|---|---|
| Calling attention to matters of urgent public importance re: | |
| Alleged act of rape committed by Police Constables. ... | 129-138 |
| Business of the House. ... | 138-140 |
| Papers laid on the Table of the House. ... | 140-141 |
| Rules issued under Sub-Section (4) of Section 23 of the Suppression of Immoral Traffic in Women and Girls' Act, 1956 (Central Act 104 of 1956). | |
| The Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Ordinance, 1958. | |
| Government Bill. | |
| The Osmania University Bill, 1958 (As reported by the Joint Select Committee). ... | 141-190 |


NOTE: * at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad.
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*[Part II – Proceedings other than Questions and Answers]*

## OFFICIAL REPORT

---

*Fourth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Thursday, the 27th November, 1958*

The House met at Nine of the Clock

MR. SPEAKER IN THE CHAIR

## QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE RE:

*Alleged Act of rape committed by Police Constables*

మిస్టర్ స్పీకర్: ఇంక ప్రశ్నలు లేవు. ఇప్పటికే 10 నిముషాలు టైము దాటింది. 74 వ రూలు క్రింద శ్రీ రత్నసభాపతిగారు - ఒక తీర్మానం ఇచ్చారు.

He is calling the attention of the Home Minister to the alleged act of the rape committed by Police Constables and something like that.

*హోంశాఖామంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి): 24-10 58 వ తేదీన కడప జిల్లా సిద్దవటం తాలూకా తక్కాలి గ్రామంలో యిద్దరు పోలీసు కానిస్టేబుల్స్, మరి యిద్దరు వ్యక్తులు దొమ్మరి బాలసుబ్బయ్య భార్య గంగమ్మను బలవంతంగా మానభంగం చేసినారని తెలిపిరి. ఈ ఫిర్యాదుపై ఇన్‌స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీసుగారు దర్యాప్తు జరిపి రిపోర్టు పంపినారు. ఆ రిపోర్టులోని వాస్తవమైన విషయాలు క్లుప్తముగా యివి:

24-10-58 తేదీన తక్కాలి గ్రామమునకు చెందిన దొమ్మరి బాల సుబ్బయ్య భార్య అయిన గంగమ్మను వెంకయ్య, సుబ్బారాయుడు అను యిద్దరు పోలీసు కానిస్టేబుల్సు, మరి యిద్దరు మానభంగము చేసినట్లు మరియు

ఆమెవద్ద వున్న 10 రూపాయిలు తీసికొనినట్లు సిద్దవటం పోలీసు స్టేషనుకు రిపోర్టు చేయబడింది. పోలీసు అధికారులు దీనిని గురించి స్వయముగా విచారణ జరుపుటకు కడప రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు గారిని పంపిరి. వారి రిపోర్టు ప్రకారం ఏ రోజునయితే ఆమెను మానభంగం చేసినారని ఫిర్యాదు చేయబడిందో ఆరోజున, అనగా 24-10-58 తేదీన రాత్రి ఆ యిద్దరు పోలీసు కాన్‌స్టేబుల్సు తక్కాలి గ్రామమునకు వెళ్ళలేదని సాక్షి పూర్వకముగా ఋజువుపర్చబడింది. ఆమెను లేడీడాక్టరు పరీక్షకూడ చేసినది. అందులో ఆమెను మానభంగము చేయ లేదని ఋజువయినది ఆ యిద్దరు కాన్‌స్టేబుల్స్ తక్కాలి గ్రామంలో త్రాగుడు మొదలైన కేసులు పట్టుకొనుటలో చాల సహాయకారులుగా వున్నారని, వారికి శిక్ష యిప్పించవలెనను దురుద్దేశముతో వారిమీద నేరములు మోప బడినవని అచ్చటి పోలీసు అధికారులు రిపోర్టుపంపించిరి.

పై విషయము లన్నియు జమ్మలమడుగు అసిస్టెంటు పోలీసు సూపరిం టెండెంట్ గారు సమూలంగా దర్యాప్తుచేసిన తరువాతనే తెలిసిన విషయములు. ఈయన యీ దర్యాప్తును జిల్లా కాంగ్రెసు కమిటీ సెక్రెటరీ అయిన శ్రీ సుబ్బా రెడ్డిగారు, మరియు కడప తాలూకా కమ్యూనిస్టు పార్టీ సెక్రెటరీ, యితర పార్టీ నాయకుల ఎదుట జరిపినారు. దీనినిబట్టి నోటీసులో తెలిపిన విషయములు యధార్థము కాదని గ్రహించవలెను.

శ్రీ బి రత్నసభాపతి (బద్వేలు) : అధ్యక్షా,...

మిస్టర్ స్పీకర్ : ముందు మీరు కూర్చోండి.

శ్రీ బి రత్నసభాపతి : నాకు స్టేట్ మెంటు యివ్వడానికి అధికారం ఉంది.

మిస్టర్ స్పీకర్ : మీరు ముందే మాట్లాడి ఉండవలసింది.

శ్రీ బి. రత్నసభాపతి : మీరు నన్ను పిలవందే ఏవిధంగా మాట్లాడను? నాకు 74 వ సెక్షన్‌క్రింద మాట్లాడడానికి అవకాశముంది.

మిస్టర్ స్పీకర్ : లేదు. కూర్చోండి.

శ్రీ బి. రత్నసభాపతి : ఉంది. ఇదివరకునుండి మీరు అలవ్ చేస్తూవచ్చారు.

మిస్టర్ స్పీకర్ : లేదు. కూర్చోండి.

శ్రీ బి. రత్నసభాపతి : వుంది. నాకు స్టేట్ మెంట్ చేసే అవకాశముంది.

మిస్టర్ స్పీకర్ : నేను కన్‌వెన్షన్ ప్రకారం చేస్తున్నాను. ఇది రేప్ కేసు. దీనిని గురించి ఎక్కువగా చెప్పనక్కర్లేదు.

శ్రీ బి. రత్నసభాపతి : అధ్యక్షా, ఎంక్వయిరీ అంతా ఒక విధంగా జరిగింది ఇక్కడికి రిపోర్టు ఒకవిధంగా వచ్చింది. సెక్షను 74 క్రింద నాకు స్టేట్‌మెంటుచేసే అధికారముందిగదా !

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు లేదు.

శ్రీ బి. రత్నసభాపతి : ఎట్లా లేదంటారు ?

మిస్టర్ స్పీకర్ : లేదు. ఆర్డర్, ఆర్డర్...కూర్చోండి. I am not going to allow you now. మొదటి స్టేజ్‌లోనే మీరు అడగవలసింది.

శ్రీ బి. రత్నసభాపతి: మీరు తరువాత అవకాశమిస్తారేమోననుకున్నాను.

మిస్టర్ స్పీకర్ : అనుకుంటే నేనేం జేయను.

శ్రీ బి. రత్నసభాపతి : అదెట్లా. మీరు అవకాశమిస్తారని నేను కూర్చున్నాను.

మిస్టర్ స్పీకర్ : సీరియస్ కేసు గనుక నేను ముందర 3 నిముషాలు మాట్లాడటానికి అవకాశమిస్తున్నాను. ఇప్పుడు ఇక లేదు.

శ్రీ బి. రత్నసభాపతి : అవునండి. ఆ రిపోర్టు వేరేవిధంగా ఉందిగదా,

మిస్టర్ స్పీకర్ : మీరు మొదట అడగలేదు.

శ్రీ బి. రత్నసభాపతి : అయితే నేను ప్రొటెస్టుచేస్తాను.

మిస్టర్ స్పీకర్ : ఆల్ రైట్.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్-జనరల్) : అధ్యక్షా, తమరు యింతకుముందునుండి ఒక సాంప్రదాయాన్ని అనుసరిస్తున్నారు. ఆవిధంగానే వారికి 3 నిమిషాలటైము యిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ఇవ్వను. మొదట్లోనే అడగాలి.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట) : అధ్యక్షా, ఇది చాలా గొప్ప విషయం. వారు చెప్పేదేదో చెప్పనివ్వండి. ఎప్పుడో ఒకప్పుడు వారికి ఛాన్సు యివ్వడంలో తప్పులేదు.

మిస్టర్ స్పీకర్ : ఋజువుకాలేదు అన్న తరువాత యింకా గొప్ప విషయమేమిటి ?

శ్రీ బి. రత్నసభాపతి : అసలు జరిగినదొకటి. ఇక్కడికివచ్చిన రిపోర్టు మరొకటి. అసలు ప్రాణంలేని అసత్యమైన రిపోర్టులు యిక్కడికి వస్తున్నాయి. ఆ రిపోర్టులను ఆధారంచేసుకొని మంత్రివర్గం ఆలోచించడం మంచిదికాదు. ఒక స్త్రీ మానభంగం జరిగింది. ఇంకా అనేక హత్యలు జరిగిన సంఘటనలు కడప జిల్లాలో ఉన్నాయి. ఈ కేసులో కమిట్ చేసినది పోలీసువాళ్ళు, విచారణ జరిపినది పోలీసువాళ్ళు, రిపోర్టు పంపినదికూడా పోలీసువాళ్ళే. ఈ రిపోర్టుపైన మంత్రివర్గం ఆధారపడుతోంద. దానికి ఇంకా సరయైన ఎంక్వయిరీ జరగవలసి ఉంది. ఈ విషయం ఆ గ్రామంలోని ప్రతి మనిషికీ తెలుసు.

మిస్టర్ స్పీకర్ : దానికి వేరే షార్టు నోటీసు క్వశ్చన్ యివ్వండి.

శ్రీ బి. రత్నసభాపతి : షార్టు నోటీసు క్వశ్చన్ క్రిందకు యిది ఎట్లా వస్తుంది? సెక్షన్ 74 క్రిందనే నాకు సరియైన ఇన్‌ఫర్‌మేషన్ రానప్పుడు షార్టు నోటీసు క్వశ్చన్‌కు ఎలా వస్తుంద ?

మిస్టర్ స్పీకర్ : నేను అలవ్ చేయడంలేదు.

శ్రీ బి. రత్నసభాపతి : ఎంక్వయిరీ జరిగినప్పుడు డివై. యస్. పి. అక్కడివారు జరిగినదంతా చెప్పారు.

*Mr. Speaker*: You are a leader of a party and you know the rules very well.

శ్రీ బి రత్నసభాపతి : లీడర్ కానివ్వండి. కాకపోనివ్వండి. అసలు విషయం గురించి మాట్లాడనివ్వకపోతే ఎలా ? మొదట నాకు అవకాశమిస్తారేమోననుకున్నాను. తరువాత మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చినతరువాత మాట్లాడనిస్తారేమో ననుకున్నాను. నిముష నిముషానికి మీరు పద్ధతులను మారుస్తుంటే ఎలా ?

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు అవకాశం యివ్వను.

*Sri B. Rathnasabhapathi*: I am walking out as a protest.

*Mr. Speaker*: All right. I have no objection.

(Sri B. Rathnasabhapathi then left the House)

శ్రీ పి నరసింగరావు: ప్రభుత్వం దానినిగురించి తిరిగి ఎంక్వయిరీ చేయడం, చేయకపోవడం అటుంచండి యథార్థమైనవిషయ మేమిటో చెప్పడానికి వారికి మూడు నిముషాల టైము యివ్వండి. మీరు ఎప్పుడూ యీ సంప్రదాయాన్ని పాటిస్తున్న దే...

మిస్టర్ స్పీకర్: వారు మొదటిలోనే అడిగితే బాగుండేది. పైగా, అది ఋజువుకాలేదు. I did not ask him to go into the details.

శ్రీ పి. నరసింగరావు: Details లోకి వెళ్ళడానికి వారుకూడా సిద్ధంగా లేరు. విచారణ న్యాయంగా జరుగలేదు. ఆ విషయాన్ని చెప్పడానికి వారు అవకాశాన్ని కోరారు. మొదట్లో వారు మాట్లాడడానికి లేచారు. కాని యింతలో మంత్రిగారు లేచి మాట్లాడడం మొదలుపెట్టడంవలన మీరు ఆఖరున అవకాశమిస్తారనే వుద్దేశంతో వారు కూర్చొనడం జరిగింది. అందువలన వారు మాట్లాడడానికి మూడునిముషాల టైము యివ్వవలసిందిగా తిరిగి మరొకసారి కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు యివ్వను.

శ్రీ పి. నరసింగరావు: అయితే నేనుకూడా వెళ్ళిపోతున్నాను.

*Mr. Speaker:* I cannot help.

శ్రీ యం. సత్యనారాయణరాజు: అధ్యక్షా, ఒకసారి మీరు......

*Mr. Speaker:* I am not going to allow you to talk

(Sri M. Satyanarayanaraju then walked out of the House)

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): ఈ ఘటన జరిగినట్లుగా కాంగ్రెసు పార్టీతో సహా అక్కడ వున్న అన్ని పార్టీలవారు చెబుతున్నారు. పోలీసు ఎంక్వయిరీ మీదే ఆధారపడకుండా ప్రభుత్వం యింకేవిధంగానైనా విచారించి, చర్య తీసుకొనడానికి ఆలోచిస్తుందా ?

మిస్టర్ స్పీకర్: ఆ విధంగా అడగండి.

శ్రీ పి. సుందరయ్య: ఇది జరిగినట్లుగా అన్ని పత్రికలలోను వచ్చింది. కాంగ్రెసు, కమ్యూనిస్టు, సోషలిస్టు అన్ని పార్టీలు కలిసి రిప్రజెంట్ చేయడం జరిగింది. అయితే పోలీసు ఎంక్వయిరీలో ఆ విధంగా జరగలేదని వచ్చిందనుకోండి పోలీసు ఎంక్వయిరీతోనే సంతృప్తిపడకుండా దానిని గురించి పబ్లిక్ విచారణ జరపడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

*Chief Minister* (*Sri N. Sanjeeva Reddy*): Mr. Speaker, Sir, The Government will think and take action. We cannot say anything at the present moment off-hand.

*Mr. Speaker*: You will please put a short notice question and we shall get the answer in a few days.

శ్రీ బసవ మానయ్య (అంథోల్): On a point of order, Sir, ఎప్పుడైతే 74 వ సెక్షను క్రింద వారు దానిని తీసుకువచ్చారో, రూల్సు ప్రకారం వారు మాట్లాడడానికి మూడు నిముషాలకైము యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ : ఎక్కడవుంది రూల్సులో ?

శ్రీ బసవ మానయ్య : వారికి మాట్లాడడానికి హక్కువుంది.

మిస్టర్ స్పీకర్ : రూల్సులో ఏమీలేదు. నేనే జనరల్‌గా మాట్లాడడానికి allow చేస్తున్నాను.

శ్రీ బసవ మానయ్య : అది మన సంప్రదాయమండి.

మిస్టర్ స్పీకర్ : మన సంప్రదాయం ఏమిటి? నేనే యిది create చేశాను. యిదివరకు ఎక్కడాలేదు.

శ్రీ బసవ మానయ్య : అలవాటు ప్రకారమైనా యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : ఇది చాలా serious and urgent issue అనే విషయం ఋజువవుతోంది గనుక, దీనికి రెండుగంటల చర్చ కావలసి ఉంది.

మిస్టర్ స్పీకర్ : Urgent issue ఏమిటి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఒక మనిషిని rape చేశారనే విషయం.

మిస్టర్ స్పీకర్ : ఆ విషయంలో సుందరయ్యగారు ఎట్లాగు short notice question ఇవ్వబోతున్నారు. దానికి answer వచ్చినతరువాత అవసరమైతే half an hour discussion ఉంటుందికాని, ఈ rape case కు రెండు గంటల చర్చ ఉంటుందా ఎక్కడైనా ?

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం - జనరల్) : ఇది కొంచెం అసహ్యాకరమైన విషయమని చెప్పారు. బహుశః కాదనుకొంటాను. ఎందుకంటే,

It is the honour of the women that is at stake in a particular place and the verdict of the police cannot be final. When the leader of the Opposition says that all parties have taken up the issue, there seems to be some truth in what he says. I think it is an important matter.

*Mr. Speaker*: Therefore, I am allowing a Short Notice Question by the Leader of the Opposition and the hon. Minister is going to reply. If there is any necessity, then you can put supplementary questions. All the information necessary will be elicited. If there is further necessity, then I shall allow half an hour discussion. I am not going to revise my ruling.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అధ్యక్షా! మీరు గట్టిగా ఉండటం మంచి దనుకోండి.

మిష్టర్ స్పీకర్ : ఉండవద్దంటే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : ఉండవద్దనడం లేదు. ఇందులో ప్రమాద మైన విషయం ఏమీలేదు. ఆయన ఏదో పొరపాటు పడ్డారు. మీరు పిలుస్తారేమో నని నేను అనుకొన్నాను అని చెబుతున్నప్పుడు, దానిని మీరు గమనించి రెండు నిమిషాల వ్యవధి ఇస్తే బాగుండేది. సుందరయ్యగారు చెప్పేవదే— పోలీసు వారు చేసిన నేరాన్ని వారే విచారణచేసి report పంపడం బాగాలేదని— ఆయన చెప్పేవాడు. రెండు నిముషాలు ఆయనకిస్తే అంతా శాంతంగా జరిగి పోతుంది. ఆయన వెళ్ళిపోవడం యిది అంతా దేనికి? రత్నసభాపతిగారిని పిలిపించి ఆయన ఏమి చెబుతారో రెండు నిమిషాలు చెప్పనివ్వండి.

*Srimati Masooma Begum* (*Pathergatti*): Mr. Speaker, Sir, this is a very important question and I do not see what the reason is for the House to laugh. I would suggest that a sub-committee be formed and a lady member may be included in that.

*Mr. Speaker*: All that will come after the Short Notice Question given by the leader of the Opposition. The hon Minister will give a reply and if there is any necessity, we will see. There is no necessity for the constitution of a sub-committee at present.

శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం (తాడేపల్లిగూడెం - జనరల్) : ఇప్పుడు ఇదిఅంతా దేనికి? ప్రభుత్వం further statement తరువాత చేస్తుందని

ముఖ్యమంత్రిగారు చెప్పారు. Home Minister గారుకూడ అదే విషయాన్ని తమ report లో చదివారు. అప్పుడు పూర్తి విషయాలు మాట్లాడుకోవచ్చు కదా ? Further statement చేయవచ్చని 74 వ Rule లో ఉంది.

మిస్టర్ స్పీకర్ : 74 వ రూల్‌లో ఏమి ఉందో చదవండి.

*Sri S. K. V. Krishnavataram*: "A member may, with the previous permission of the Speaker, call the attention of a Minister to any matter of urgent public importance and the Minister may make a brief statement or ask for time to make a statement at a latter hour or date."

Further statement would avoid all this controversy.

*Mr. Speaker*: ఏమీలేదే!

The point is not what should be done hereafter. That will be decided if the hon. Leader of the Opposition asks a short notice question.

ఇప్పుడు ఇవన్నీవస్తాయి. నేను strict గా చెప్పింది ఏమిటంటే– మంత్రి గారు స్టేటుమెంటు ఇచ్చినతరువాత మళ్ళీ allow చేయనని, దానిమీద ఆయన insist చేశారు. I also insisted.

శ్రీ యస్ కె. వి. కృష్ణావతారం : ఏమీ అక్కరలేదండి. Allegations true అయినదీ కానిదీ ఒక్క medical examination అయిన తరువాత తేలి పోతుంది. Every thing would have been proved or disproved.

శ్రీ కె. వెంకటరావు : హోమ్ మంత్రిగారు చదివినదానిలో అంతా స్పష్టంగా ఉంది.

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఇప్పుడు ఆ Statement వినలేదో, విన్న తరువాతే ఆ confusion వచ్చినదో నాకు తెలియదు. కాంగ్రెస్, కమ్యూనిష్టు, సోషలిష్టు పార్టీవారిని ఎదురుగుండా పెట్టుకొని ఒక పోలీసు ఆఫీసరు విచారణ చేసినట్లు యిప్పుడు చదివిన Statement లో ఉంది. Medical Certificate కూడా తీసుకొన్నారు. ఇంకా ఏమైనా కావాలంటే సుందరయ్యగారు short notice question వేస్తామన్నారు.

మిస్టర్ స్పీకర్ : అప్పుడు ఇంకా వివరంగా చెప్పవచ్చు. దానికి ఏమీ ఆక్షేపణలేదు. అప్పుడు చెబుతారు కాబట్టి కూర్చోమంటే ఆయన కూర్చు

న్నారు నేను దానికి అంగీకరించాను I cannot allow anybody to do like that. When I request a Member to sit down, he must sit down and then politely we shall discuss.

*శ్రీ పి. సుందరయ్య : ముఖ్యమంత్రిగారు చెబుతున్నట్లు పోలీసు రిపోర్టులో విచారణ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధుల ఎదుట జరిగినట్లు ఉంది. నాకు యింకా ఆ రిపోర్టు అందలేదనుకోండి ఈ విచారణతో ఈ పార్టీల ప్రతినిధులు సంతృప్తి చెందారో లేక వీరేమైనా representation చేశారో నాకు తెలియదు. పత్రికల్లో చదివిన వార్తనుబట్టి డాక్టరు పరీక్షకు ఆమె నిరాకరించినట్లు ఉంది. వెంటనే పరీక్షచేస్తే ఏమైనా బయలుపడుతుంది కాని, 5, 6 రోజులు గడిచాక చేస్తే ఏమి బయలుపడుతుందో నాకు ఏమీ అర్థంకావడం లేదు. ఇది కూడా నేను పత్రికల్లో చూశాను. కేవలం పోలీసు రిపోర్టు తీర్పుతో సంతృప్తి చెందక, further enquiry చేయించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అని అడుగుతున్నాను. నేను short notice question ఇచ్చినట్లయితే రెండవ రోజునే పోలీసులు పంపిన report నే మంత్రిగారు చెప్పినందువల్ల ప్రయోజనం ఏమీ ఉండదు. గ్రామస్థులు, అన్ని పార్టీలవారు కూడ ఈ విషయంలో ఆందోళనచెంది ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. కాబట్టి కేవలం పోలీసు report తో, వారి తీర్పుతో సంతృప్తిచెందకుండా, ప్రభుత్వం ఇంకొక చర్య తీసుకోవలసి ఉంటుంది. దానినిగురించి ఆలోచిస్తుందా ప్రభుత్వం? అని అడిగితే, వెంటనే చెప్పలేను, ఆలోచించి ఏమి చర్య తీసుకోవాలో తరువాత చెబుతామన్నారు. ప్రతిష్టకోసం, అవునా? కాదా? అని తేల్చడంకాదిది. Short notice question వేస్తాము అనుకోండి. అవునా? కాదా? అంటే కాదని సమాధాన మిచ్చినందువల్ల ఉపయోగంలేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : I accept to that extent, Sir. ఇంకా దీనిని గురించి express చేసిన అనుమానాలనుబట్టి ఇంకో Non-Police Officer ద్వారా further information తెప్పించుకొంటాము. Un-satisfactory enquiry; అనేది వాస్తవంగా జరిగినట్లు బయటపడితే కఠిన చర్య తీసుకొనడానికి ప్రభుత్వం ఎప్పుడు కూడా వెనకాడదని నేను చెబుతున్నాను.

శ్రీ డి. కొండయ్యచౌదరి (కందుకూరు) : On a point of Order, Sir.- బసవ మానయ్యగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఇదివరకు అలాంటి convention లేదనియు; తామే అట్టి సాంప్రదాయాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. తమరు ఏర్పాటు చేసిన convention ను over-rule చేసేంతవరకు, దానిని అమలుకు పెట్టడానికి వీల్లేదా? ప్రతిరోజు మార్చడానికి వీలుందా?

మిస్టర్ స్పీకర్ : ఆఖరున కాకుండా, మొదటనే "నేను చెబుతాను" అంటే, నేను allow చేసి ఉందును.

*Sri D. Kondiah Chowdary*: What I submit is this, Sir. Unless a convention is over-ruled, that convention should be followed, even though it is established by the hon. Speaker. There is no question of changing it each and every day.

*Mr. Speaker*: No, I have not changed it.

*Sri D. Kondiah Chowdary*: You were pleased to state, Sir, that you have established a convention........

*Mr. Speaker*: No, no, you have misunderstood it.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : ఇంకొక convention కూడా ఉన్నదండి. తాము సమ్మతిస్తే "నేను చెప్పే ముందు తీర్మానాన్ని రద్దుచేసికొని, వేరే తీర్మానాన్ని తీసుకువస్తాను" అని అంటే allow చేసే convention కూడ ఉన్నది, దాని ప్రకారం చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : అవునండి. వారు insist చేసి, ఏమైనాసరే నేను కూర్చోనని అన్నప్పుడు నేను ఏమి చేయాలి? అదీ నాకు వచ్చిన బాధ.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : ఇది చిన్న విషయం. దీనిని గురించి అంత పట్టు పట్టవలసిన అవసరం లేదని నా మనవి.

శ్రీ యమ్. ఎస్. రాజలింగం (చిల్లంచెర్ల) : ప్రశ్నలు సాధారణంగా, మనకున్న rules ప్రకారం, informative గా ఉండాలి కాని; తమ opinions ను express చేసే right సభ్యులకు ఉన్నదో, లేదో నాకు అనుమానం. బహుశః మనం క్రొత్త చిక్కుల్లోకి పోతున్నామేమో. Questions మీద, answers మీద information తెప్పించే పద్ధతికూడా rules కు విరుద్ధమని స్పీకర్ గారికి నేను మనవి చేస్తున్నాను.

## BUSINESS OF THE HOUSE

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : అధ్యక్షా! శ్రీకాకుళం జిల్లాలో నాగావళి నదిపైన............

*Mr. Speaker*: Are you ready to reply?

సహాయమంత్రి శాఖమంత్రి (శ్రీ ఎం. నరసింగరావు) : కావలసినంత information లేదు. బ్రిడ్జి wash out అయిపోయింది. అది అందరికి తెలిసినదే!

కాని దానికి కారణాలు ఏమిటి? అక్కడ ఏ defect ఉన్నది? అనే విషయాలు తెలుసుకొనుటకు యింకా వ్యవధి కావాలి.

*Mr. Speaker*: You want some time.

*Sri M. Narsing Rao*: Yes.

మిస్టర్ స్పీకర్ : Shall I give a week's time? ఎందుచేతనంటే substantial information ఉండాలి.

శ్రీ ఎం. నరసింగరావు : 6, 7 రోజులు చాలండి.

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా! తమరు 'వ్యవధి యిస్తాను' అన్నప్పుడు నేను కాదు అనడానికి వీలులేదు. కాని ఈ incident అక్టోబరు 5వ తేది రాత్రి జరిగింది. అప్పుడే నవంబరు 27 లో ఉన్నాము. ఇది చాలా క్రొత్తగా కట్టిన బ్రిడ్జి. సుమారు 7 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు.

మిస్టర్ స్పీకర్ : మీకైనా పూర్తి information కావాలికదా! ఆయన దగ్గర ప్రస్తుతం పూర్తి information లేదు.

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా! కనీసం ఇటువంటి ప్రత్యేక సంఘటనలలో నైనా త్వరగా ఛోగట్టా తెప్పించవలసి ఉంటుంది. నెలా పదిహేను రోజులు అయింది. 7 లక్షల రూపాయలు నష్టం అయింది. ఈ వ్యవధిలో నైనా information సేకరించలేకపోతే, మనం నిర్వర్తించవలసిన ధర్మానికి వ్యతిరేకంగా ఉంటుందేమో అని నా మనవి.

శ్రీ ఎం. నరసింగరావు : మనవిచేస్తున్నాను.........

మిస్టర్ స్పీకర్ : ఇంకెందుకు? పూర్తిగా ఒకేసారే మనవిచేయవచ్చు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అధ్యక్షా! మాకు తెలియకపోలేదు. డిటైల్సు లేకపోవచ్చు. ప్రభుత్వానికి కళ్లు మూసుకుపోతున్నాయని ఏదో రూలు 74 క్రింద అసెంబ్లీలో మోషన్ తీసుకొనివచ్చేవరకు ప్రభుత్వం ఊరుకోలేదు. నేను, రెవిన్యూమంత్రిగారు, ఇరిగేషన్‌మంత్రిగారు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు అందరం వెళ్లి చూచివచ్చాము. కాని అసెంబ్లీలో opinion express చేసేటప్పుడు అథారిటేటివ్‌గా ఉండాలి బహిరంగ సభల్లో ఉపన్యాసాలు యిచ్చే ధోరణిలో యిక్కడ ఉండకూడదు అనే ఉద్దేశంతో, ఒక వారంరోజులు వ్యవధి కావాలని అడుగుతున్నాం.

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా! ఇంతమంది మంత్రులు చాలా ఆతురతతో చూచారు కాబట్టే ఏమైన information సంపాదించిఉంటారని అనుకున్నాను. వివరాలు ఏమైనా సంపాదించిఉంటారనే ఉద్దేశంతోటే ఎడ్జర్న్‌మెంటు మోషన

నేను దాఖలుచేసుకున్నాను కాని, మంత్రులు చూడలేదని నేను మనవిచేయ లేదు.

మిస్టర్ స్పీకర్ : చూడలేదని ప్రశ్న కాదు. మీకు full information కావాలి. సభ్యులకు సాధ్యమైనంతవరకు ఎక్కువ information తెప్పించి యివ్వాలనే anxiety లో నేను ఉంటాను.

శ్రీ పి. నరసింహ అప్పారావు (పాలకొండ) : అధ్యక్షా ! ఈ వ్యవహారం ముఖ్యంగా మా తాలూకాకు సంబంధించినటువంటిది. భోగట్టాకోసం ఎంత కాలం తీసుకొన్నా వెంటనే మాత్రం ప్రజలకు యిబ్బందికలుగకుండా ఆ works ప్రారంభించేటట్లు చూడమని కోరుతున్నాను. Information కోసం అనవసర తగవుల్లోకి దిగకుండా వెంటనే పనిఅయి, మాకు సౌకర్యంకలిగేటట్లు చూడమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా ! ఏ తాలూకాలో జరిగిన సంఘటనలను ఆ తాలూకాకు సంబంధించిన గౌరవసభ్యులే చెప్పడానికి అర్హతఉంటుందని అనుకోవడం సబబుకాదు అనుకొంటాను

శ్రీ పి. నరసింహ అప్పారావు : నేనా ఉద్దేశంతో చెప్పలేదు. ఎంక్వయిరీ చేయవచ్చు. నేను ఎంక్వయిరీ వద్దని చెప్పలేదు. Works మాత్రం త్వరగా, ఎంక్వయిరీతో సంబంధంలేక జరగాలని మాత్రమే చెప్పాను.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

### *Rules issued under Sub-section (4) of Section 23 of the Suppression of Immoral Traffic in Women and Girls' Act 1956 (Central Act 104 of 1956)*

*The Minister for Home (Sri K. V. Ranga Reddy)*: Sir, I beg to lay on the Table of the House under sub-section (4) of Section 23 of the Suppression of Immoral Traffic in Women and Girls' Act 1956 (Central Act 104 of 1956), a copy of the Rules issued under Section 23 (1) of the said Act, published in Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette, dated 7th August, 1958.

*Mr. Speaker:* Paper laid on the Table.

## *Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Ordinance, 1958*

*The Minister for Local Administration (Sri D. Sanjivayya)*: Sir, I beg to lay on the Table of the House under the provisions of Article 213 (2) (a) of the Constitution of India, a copy of the Hyderabad Municipal Corporations (Andhra Pradesh Amendment) Ordinance, 1958 published as No. 23 at pages 155-156 in Part IV-B Extraordinary issue of the Andhra Pradesh Gazette, dated 19th November, 1958.

*Mr. Speaker:* Paper laid on the Table.

## GOVERNMENT BILL

### (*The Osmania University Bill 1958 as reported by the Joint Select Committee*)

* *Sri Mir Ahmed Ali Khan (Malakpet)*: Mr. Speaker, Sir, I have carefully read the minute of dissent submitted in the Joint Select Committee by the hon. Members of the opposition. In the enthusiasm of criticising the majority party, they have overlooked the fundamentals which they themselves have submitted in the beginning of the dissent note *viz.*, "We consider that the University must have autonomy in its day-to-day functioning to carry out the educational policies as laid down by the Legislature, subject to the overall supervision of the State Government which should intervene only when serious failures or maladministration continue to occur."

The one point they have referred to is that the educational policy to be laid down by the Legislature and they have consented to the overall supervision of the State Government. In cases of maladministration or serious failures they even agree to the intervention of the Government. Later on they have given much force on the democratic principles. I do not know what they mean by the democratic principles! So far as Government and Legislature are concerned, they are the only machinery available as a democratic unit. Government is nothing but the representative of the Legislature and the Legislature is a representative of the people elected on adult franchise basis. What more democratic institutions are to be sought?

They have submitted that the Vice-Chancellor should be elected by the Senate and they have also submitted that the Government should have less and less connection with the University. But so far as I could see from the minute of dissent, they have not submitted the ways in which the Senate should be a democratic body. If you dis-associate the Government which is a democratic body and do not create any other democratic machinery, how can the Senate be called a democratic body by which the Vice-Chancellor has to be elected? So, I humbly submit that according to the democratic set up, the Legislature and the representatives of the Legislature - the Government — are the only authority which should have the power to take more and more part in the University affairs. Though it may look inconsistent with some ideas prevailing here, but the fact is that as I said yesterday, there was a foreign rule in our country from a long time. The universities were formed in those days when there was the alien Government. Now, the Government is the representative of the Assembly and the Assembly is the representative of the people. Therefore, we should not fear that the Government is taking more and more part in the University matters, because there is no other system of democratic set up in the country except this. Therefore, I humbly submit that the very fundamentals which they agreed in the beginning but later on deviated is not a reasonable one.

In another paragraph they have said: "We could not agree to this and we have suggested that there is no need of either a Chancellor or a Pro-Chancellor and the powers that are to be exercised may be entrusted to the Vice-Chancellor and the post of the Vice-Chancelor has to be an elected one." They want that the Chancel lor's post should be abolished. Vice-Ceancellor means the representative of the Chancellor. They agree that there should be a Vice-Chancellor. But it is beyond my understanding capacity how there can be a Vice-Chancellor without a Chancellor. As I have already stated yesterday, in the Osmania University there is a tradition of having the Chief Minister as the Chancellor. While the other Universities had Gover-

nors as Chancellor, this pattern was introduced here at the time of the British. When popular Governments have been formed, why should not the Chief Minister of the State be the Chancellor in all the Universities? If we have a good thing, we should not leave it simply because it is not found in the other Universities. Even last time when the Bill was introduced, I pleaded for the retention of this tradition that the Chief Minister should be the Chancellor of the University. Now, I find it is deleted. I am thankful to the Joint Select Committee that it has atleast mentioned the post of Pro-Chancellor, and I hope at least that office will be filled by the Chief Minister. Sir, in discussing this matter we should not think of personalities or parties, but only of fundamental principles. Therefore, I request that the report of the Joint Select Committee, which is a majority report, may be adopted.

It is stated that Universities may interfere in politics. Just as we have a tradition that the services should not partake in politics and that they should serve the Government whichever political party may be at the head of the administration, so also the Universities should be above politics. We ought to lay down those principles.

Sir, though I support the Bill I have got a small amendment which might have been overlooked at the Joint Select Committee stage.

*Mr. Speaker*: You are sending it separately.

*Sri Mir Ahmed Ali Khan*: Yes, Sir, I am sending it.

In the Faculties and the Board of Studies, I want that a Faculty for a comparative study on scientific grounds of Hindu and Muslim Religion should be included in the List of Faculties. This is very necessary, Sir, because we have got different traditions. With this amendment, I support the Bill and also hope that my amendment will be accepted.

శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట): అధ్యక్షా! ఈబిల్లు సెలెక్టుకమిటీకి పంపబడి తిరిగివచ్చినతరువాత యింకా ఎక్కువగా అప్రజాస్వామికము అయిన

దనే విషయములో ఎవరికి అభిప్రాయబేధం వుండదనే నేను అనుకొంటున్నాను. గ్రామపంచాయతీలతోసహా ప్రజాస్వామ్యం యింకా ఎక్కువగా పెంపొందాలి అని ప్లానింగ్ కమిషన్, కేంద్రప్రభుత్వము చెబుతున్నప్పటికి, విశ్వవిద్యాల యాలలో ఈ విధానాన్ని అనుసరించటం శోచనీయమైన విషయమని మనవి చేస్తున్నాను సెనేట్‌లో ప్రభుత్వంతరపున ప్రతినిధులు కొందరు, ప్రజాప్రతినిధులు కొందరు, విద్యారంగంనుండి కొందరు సభ్యులు వుండాలనే విషయములో ఎవరికి భేదాభిప్రాయము లేదు. కాని ఈ మూడుకూడా ఏపాళ్ళలో వుండాలనే విషయమే విచారణీయాంశముగా వున్నది. విద్యారంగానికి 50 వరకు కేటా యించాలని, మిగతా 50 లో మిగతావారంతా వుండాలని రాధాకృష్ణన్ కమిటీవారు 1948 లో సూచించారు. కాని ఈరోజు విద్యారంగమునుండి రావలసినవారిని తగ్గించి ప్రజాప్రతినిధులనుండి రావలసిన వారినిగూడ తగ్గించి ప్రభుత్వం తరపునుండి వచ్చేవారినే ఎక్కువగా వుంచటం జరుగుచున్నది. అందువల్ల ఎక్కువ విషయాలలో జోక్యం కల్గించుకొనే అవకాశం ప్రభుత్వా నికి లభిస్తుంది.

మొదట బిల్లు గెజిటులో పబ్లిష్ చేసినపుడు ప్రో ఛాన్సలర్ పదవిని వుంచా లని పెట్టినప్పటికి ప్రజాభిప్రాయం దానికి వ్యతిరేకంగా వుండటంవల్ల గ్రూపు రాజకీయాలు దానిలో ప్రవేశించి విద్యాసంస్థ స్వాతంత్ర్యానికి భంగం కలుగు తుందని ప్రజలు వెల్లడించటంవల్ల ప్రభుత్వం ఆ ఉద్దేశాన్ని విరమించుకొన్నది. కాని మరల ఆ ప్రో ఛాన్సలరు post ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజాభి ప్రాయాన్ని తిరస్కరించటమే దాని ఉద్దేశమని మేము భావిస్తున్నాము. ప్రజల తరపున కంటె ప్రభుత్వము తరపున ఎక్కువ జోక్యంకల్గించుకోవటంవల్లనే విశ్వ విద్యాలయములు ఎక్కువగా పాడౌతున్నాయని రాధాకృష్ణన్ కమిటీ రిపోర్టులో వ్రాయబడింది. ఆ విషయాలన్నింటిని త్రోసిపుచ్చి మరల జోక్యం కల్గించుకో టానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూ వుంది. సెనేటులోను, సిండికేటులోను Finance Secretary ఎందుకు వుండాలో అర్థం కావటంలేదు. అన్ని కాలేజీల ప్రిన్సి పాల్సును చేర్చుకొంటే సరిపోయేదానికి బదులు అన్ని Department Heads ను వాటిలో వేయటం జరిగింది. చర్చలలో పాల్గొనటమేగాక వారికి ఓటింగు హక్కుకూడ ఇవ్వబడింది. చివరకు National Cadet Corps Circle commander కు కూడా దానిలో స్థానం ఇవ్వబడింది.

District Boards నేడో రేపో రద్దుకానున్నవి. ఏమైనా District Boards అక్కడక్కడ మిగిలితే అందులో వున్నవాండ్లు కేవలము ప్రభుత్వ nominees. వాటినుండి నామినేట్‌చేయడ మెందుకు ? ఇక వైస్-ఛాన్సలర్

ఎన్నిక విషయంలోకూడా ఏదో పానల్ పద్ధతి పెట్టినట్లయితే అవాంఛనీయమైన ఎలక్షన్ జరిగేకుండా selection జరుగుతుందనే సూత్రాన్ని జాయింట్ సెలక్షన్ కమిటీవారు చెప్పినమాట నిజమే కాని దానినికూడా తిరస్కరించారు వారేమి చెప్పారంటే కేవలము సిండికేటును ఎన్నుకున్నారు. ఆసిండికేట్ కూడా ఒక్క పేరుమాత్రమే సూచించాలన్నారు కాని వారు అట్లకాకుండా సిండికేటు ఇద్దరిని ఎన్నికచేస్తే గవర్నర్ ఆ ఇద్దరికి మళ్ళీ ఒకరిని ఎంచుకుంటారట. అంటే ఆ పానల్ వారికికూడా సంపూర్ణ స్వాతంత్ర్యము లేకుండాచేశారు. పైగా ఒక్క పేరు కాకుండా ముగ్గురికి తక్కువ కాకుండా వుండేటటువంటి పేర్లను సూచించమని ఇంకొకటి చెప్పారు. ఇట్లాచేస్తే మళ్ళీ ఆ list ను తిరిగి వాపసుచేసే అధికారము కూడా ఛాన్సలర్‌కు యిచ్చారు అంతేకాకుండా ఆఖరుకు veto చేసే అధికారముకూడా ఛాన్సలరుకు యిచ్చారు ఈ రకంగా మొత్తముమీద యూనివర్శిటీయొక్క స్వాతంత్ర్యాన్ని తమ చేతులలో పెట్టుకుందామనే సంకల్పము తప్ప ప్రభుత్వానికి మరొకటి ఇందులో కన్పించడము లేదు ఇందులో democracy కాని విద్యావిషయానికి సంబంధించిన ఆలోచనలు కాని ఎంతమాత్రము లేవు. Political Groups కు సంబంధించిన ఆలోచనలు తప్ప మరొకటి కాదన్న విషయము స్పష్టంగా మనకు బోధపడుతుంది. మన విద్యామంత్రిగారు ఇదివరకు ఆంధ్ర సెనేట్‌లో వారు మాట్లాడుచున్నప్పుడు యీ వైస్ ఛాన్సలర్ పదవి అనేది యూనివర్శిటీకి వుండే హక్కని, గవర్నమెంటు ఎంతమాత్రము తీసికోవడానికి వీలులేదని ఎలక్షన్ పద్ధతిలోనే వుండాలని వారు గట్టిగా చెప్పినట్లు minutes వుండనేవున్నాయి. ఇప్పుడు అది అనవసరమని వారు మార్చుకోవలసి వచ్చింది అంటే కేవలము రాజకీయ అభిప్రాయాల కోసము తప్ప మరొకటి ఏమీకాదని బోధపడుచున్నది. రెండవది: యీ యూనివర్శిటీలలో అడ్మిషన్‌ను గురించి religion కు సంబంధములేకుండా, sects కు సంబంధములేకుండా nationality కి సంబంధము లేకుండా చేర్చుకుంటామని పెట్టినటువంటి Clause ఒకటి యున్నది. అందులో క్రీడ్ కూడా మొట్టమొదట కలిపి తర్వాత మళ్ళీ తీసివేశారు అది constitution కు వ్యతిరేకమైన విషయంగా కన్పిస్తున్నది. విద్యారంగములో దేశంలో వుండే వివిధఅభిప్రాయాల సిద్ధాంతాలకు సంబంధించినవారికి సరియైన అవకాశము వుండాలి. అందువల్ల దానిని తప్పకుండా మార్చవలసి వుంటుందని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ యమ్. యస్. రాజలింగం : అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీ మొదటినుంచికూడా కొంతవరకు రాజకీయాలతోను కొంతవరకు విద్యావిషయములలోను సంబంధమున్న సమస్యగా వుండిపోయింది. అసలు యూనివర్శిటీ

చరిత్రే యీ విధంగావుంది. దానిలోని medium of instruction సమస్య వచ్చినపుడు దానిని Centre తీసుకోవాలా వద్దా అనే సమస్యదాక దాని చరిత్ర వున్నది. అయితే ఇప్పటికికూడా విద్యావేత్తల కది సమస్యగానే వుండిపోయిందన్నమాట. అందువలన ఒకవేళ ఇపుడు వుండేటటువంటి బిల్లును మనము పరిశీలించదలచుకుంటే, ఆర్థికదృక్పథంతో చూడవలసిన అవసరము ఏర్పడిందని నేను అనుకుంటున్నాను. విద్యావేత్త లనుకొనేవాండ్లు బిల్లులోని provisions ఏవిధంగా వున్నవని అనుకుంటున్నారు? Politicians కు విశ్వవిద్యాలయంలో స్థానము వచ్చింది. ఈ నిర్ణయాలు ఉచితమా? అనుచితమా? అనేటటువంటి lines మీదకూడా ఆలోచించవలసిన అవసరము ఏర్పడింది. Minutes of dissen ఒకసారి చూచినట్లయితే :

"We consider that the University must have autonomy in its day-to-day functioning to carry out the educational policy as laid down by the Legislature" అని ఉన్నది.

ఈ విషయంలో అహమ్మదాలీగారు కూడా కొంత చెప్పారు. అసలు సభ్యులైన మనము కొంచెము తప్పుటర్థము చేసుకుంటున్నామేమో. యూనివర్శిటీ పాలసీలు ఏవైతే వున్నవో వాటిని నిశ్చయించేది స్టేట్ లెజిస్లేచర్లు కాదు. పార్లమెంటుకూడా కాదు అని చెప్పవచ్చును. మొట్టమొదటి వాక్యమే యీ రకంగా వుండడములో opposition వారు యే మన స్తత్వంతో దీనిని చూస్తున్నారనేది బోధపడుతుందని నేను అనుకుంటాను. ఏ పరిస్థితులలోకూడా అది లెజిస్లేచరుకు సంబంధించిన సమస్యకాదు. ఇకపోతే గవర్నర్ అనే అతనికి statutes ను veto చేసే అధికారం యివ్వడమా లేదా అనే సమస్య ఉన్నది. వైస్-ఛాన్సలర్కైనా veto power వుంటే యింత తికమక అయ్యేదికాదు. కాని గవర్నర్ అనేమాటకే కొంత political background, రాజకీయ చరిత్ర ఇవన్నీ వున్నవి. అంతేకాకుండా గవర్నరు ఇపుడు nominal Head. దీనికి ఛాన్సలరుగా అతనిని వుంచి అతడు veto excercise చేస్తాడనేటప్పటికి cabinet influence చేస్తుందేమో, political influences పడుతాయేమో, educationists influences ఎక్కువవపడవేమో అనే అనుమానానికి దారితీసిన సమస్యగా వుండిపోయింది. గవర్నరుగా వుండి ఇటువంటి ఛాన్సలరుహోదాలో veto చేయడానికి బహుశా ఒప్పుకోడని నేను అనుకుంటున్నాను. కొందరు సభ్యులు finance విషయాన్నికూడా చర్చించారు. ఈ విషయంకూడా చర్చించవలసినది మనము కాదేమో అనుకుంటాను. అసలు finances విషయము చర్చించవలసినది యూనివర్శిటీ Finance Committee, కేవలము lump sum allotment చేసే అంత

వరకే యీ గవర్నమెంటు ప్రసక్తి వుంటుంది. కాబట్టి మనము కొంచెము out of the way వెళ్ళి మనము తీసికోకూడని వాటిని కొన్ని తీసికున్నామేమోనని యీ Joint Select Committee Report చూచినతర్వాత నేను అభిప్రాయపడు చున్నాను.

శ్రీ గోవిందరాజులుగారిచ్చిన రిపోర్టు ఒకటి వుంది. దానిలో ఎన్నికలు ఉండాలనే ధోరణిలోనే వారు చెప్పారు. దురదృష్టవశాత్తు వారు వ్రాసిన దానిలో ఒక చిన్న ముక్క వుంది:

"We are therefore reluctant to recommend the dropping of the system of election to a panel or directly for the Vice-Chancellor's post, unless it is clear that the Senate of a particular University is incapable of rightly choosing its Vice-Chancellor."

అంటే వారు కూడా ఒక condition చెప్పారు. ఒకవేళ Senate కనుక incapable అని తేలితే nomination కు కొంత అవకాశం యిచ్చారు. అది చేసినవారు యింకో పని కూడా చేస్తే బాగుండేది. అట్లాంటి situation ను determine చేసే authority ఎవరు? Is it the Academic Council, or the Senate or the Government? అది నిర్ణయించేవా రెవరనే అంశం స్పష్టంగా చెబితే యీ బిల్లును సరిగ్గా పరిశీలించే అవకాశం వచ్చే దేమో అనుకుంటున్నాను. ఇది as an educationist చూస్తే యీ విషయాలు బోధపడుతున్నాయి గాని Legislature లో మనం కూర్చుని ఉస్మానియా యూనివర్శిటీ యొక్క చరిత్రను దృష్టిలో పెట్టుకున్నప్పుడు as a politicion గా కూడా చూడవలసిన అగత్యం వుంది. శ్రీ డి. యస్. రెడ్డిగారిని Vice-Chancellor గా appoint చేశారు. వారియొక్క మేధాశక్తిని గురించి గాని, వారియొక్క పరిపాలనా శక్తిని గురించి గాని యిప్పటి విద్యార్థులలోను, ప్రొఫెసర్లలోనూ భిన్నాభిప్రాయాలున్నట్లు రిపోర్టులు రాలేదు. కాని ఏ background లో వారు వచ్చారని ఊహించబడుతున్నదో దాని పర్యవసానంగా కొంత ఆందోళన, ఉద్యమం జరిగింది. దురదృష్టవశాత్తు యీ ఆందోళన విద్యావేత్తల ఆందోళనగా రాలేదు. హైదరాబాదులోని educationists అందరూ కలిసి ఒక conference చేసి లేక Senate Members అందరూ కలిసి "అయ్యా, యీ యీ కారణాలవల్ల యీ Vice-Chancellor మాకు నచ్చలేదు" అని ఒక తీర్మానం చేస్తే దీని స్వరూపం వేరుగా వుండేది. దురదృష్టవశాత్తు యీ ఉద్యమం విద్యార్థులచేతులలోకి, మరికొంతమందిచేతులలోకి పోయి, దాని ఫలితంగా అది తెలంగాణాసమస్యగా మారి తెలంగాణా రాజకీయఉద్యమంలో

[illegible] తెలంగాణా [illegible] వాతావరణం [illegible]. [illegible] విద్యావేత్తగా [illegible] అవసరం [illegible] ఈ back-ground లో [illegible], [illegible] శ్రీ రంగారెడ్డిగారు [illegible] line లో [illegible] శ్రీ రంగారెడ్డిగారి [illegible] statement ను [illegible] point [illegible]. [illegible] నేనున్నానంటే,

"In the Minute of dissent it is stated: So and so 'made a statement previously that an election would be held for filling the post of Vice-Chancellor, as soon as the present University Charter was revised and that it was desirable to have election after the new Act comes into force. He also observed that local conditions have to be kept in mind while arriving at a decision."

Local Conditions అనే పదము శ్రీ వాసుదేవనాయక్‌గారు నామినేషన్లు ఏ పరిస్థితిలో పెట్టాలో ఏది ఎంత అభిప్రాయంగా ఉన్నదో. ఏ local conditions లో వాయిదాపడేటట్లు జరగాలన్నది అనే అభిప్రాయంగా ఉండినట్టు ఉంది. Local conditions అనటంవల్ల ఎన్నికలు జరగాలని వీలు లేకపోయినా, ఎన్నికలు అక్కరలేదు. నామినేషనలు కావాలనుకున్నవారు ఏమి చేస్తారో విధిగా ఆలోచించడానికి ఆస్కారము దానిలో లేకపోలేదు. అయినప్పటికి శ్రీ రంగారెడ్డిగారిపైన రెండు బాధ్యతలుండె. వారిని తెలంగాణా పితామహులని, Father of Telangana అని యిప్పటికి అనుకుంటాము. అది నిజం గాని Joint Select Committee పంపులకు, నేనారోజున శాసనసభలో వచ్చినప్పుడు, అప్పటివరకు తెలిపినపుడే mittee కి నేరుగా వాడను. కాని Father of Telangana అయిన శ్రీ రంగారెడ్డిగారు ఉస్మానియా యూనివర్సిటీ శాఖల విద్యపై Regional Committee కి అధికారంవున్నా, లేకపోయినా, కనీసం తెలంగాణాలోని విద్యాభివృద్ధి దేశం మొత్తం ముందుకు పోవడానికి తోడ్పడుతోంది కాబట్టి, అక్కడికి వచ్చేటట్లు చేసి వారి అభిప్రాయం తీసుకుని, తరువాత అవసరమైతే Joint Select Committee లేకుండానే ముందుకు తీసుకుని వెళ్ళితే బాగుండేదేమో? అయితే నా అనుమానం; అది లేకుండా వారు చేసిన పరిస్థితులలోనే తెలంగాణా ప్రజలు బాగుపడతారనే విశ్వాసం వారికి చిక్కివుండవచ్చు. ఆ విశ్వాసం వారికి చిక్కివుంది కాబట్టే యీ బిల్లు యీ స్వరూపంలో వుండనుకోవలసివస్తుంది. ఈ బిల్లులో

personal element ఎక్కువగా అగపడుచున్నది. Merits and demerits of the case వదలి పెట్టి యీ బిల్లు శ్రీ రంగారెడ్డిగారిమీద centralize అయినది. శ్రీ రంగారెడ్డిగారు వచ్చి ఉద్యమం ఆపమంటే ఆగింది. ఇప్పుడు చేస్తున్నదాని implications మంచి, చెడూ దీని భవిష్యత్తంతా శ్రీ రంగారెడ్డిగారిమీద ఆధార పడ్డది. స్పష్టంగా చెప్పాలంటే ఇది trial of Sri Ranga Reddy అయినది. శ్రీ రంగారెడ్డిగారు బిల్లును తెచ్చి ఉస్మానియా యూనివర్శిటీ యొక్క భవిష్యత్తును వారూహించిన పద్ధతిలో ముందుకు తీసుకువచ్చేఅవకాశం వుందో లేదో తేల్చుకో వలసిన బాధ్యత వారిమీదవుంది. మనం ఒకసారి వారి leadership ఒప్పుకున్నాం కనుక వారి దగ్గరనుంచే "ఇది సక్రమంగా జరుగదు. దీనిలో మార్పులు రావాలి" అని దీనిని మార్చేవరకూ వారి ననుసరించవలసిన వాతావరణం యిప్పుడు వుంది. That is the logical consequence of things. మిగతా దంతా వదిలిపెట్టండి. Merits and demerits of nominations and elections గురించి రెండు విధాలా వాదించవచ్చు. Individual democracy దగ్గరనుంచి group democracy and party democracy వరకూ పోయి ప్రజలను ఎక్కడ పెట్టాలో తెలియకుండా అవస్థ పడుచున్నాం. చాలా పరిణామాలు జరుగుతున్నాయి. ఇప్పుడు వచ్చినది మేలో చిక్కో యింకా స్పష్టంగా తెలియడంలేదు. దీనికి ఒక fair trial యివ్వడం మంచిది. దీనిపైన మరల వీధులలో శ్రీ రంగారెడ్డిగారి నాయకత్వం ఒకటి, మరొకరిది ఇంకొక నాయకత్వంవస్తే అది to the 'detriment of Telangana' అవుతుంది. ఒక విద్యావేత్తగా యీ బిల్లులోని కొన్ని అంశాలతో నేను ఏకీభవించలేను. గవర్నరుకు Veto యిచ్చే పద్ధతికి నేను అనుకూలుడను కాను. ఒకే వ్యక్తి చేతులలో అధికారం కేంద్రీకృతం కావడం నా కిష్టంలేదు. కాని జరిగినది జరిగిపోయింది. దానిని తప్పించే పరిస్థితి లేకుండావుంది. కాని శ్రీ రంగారెడ్డిగారికే trial యివ్వాలంటాను. శ్రీ రంగారెడ్డిగారే ఏరోజునైతే యీ nominations వల్ల మాకు నష్టంవచ్చిందని అంటారో అప్పుడు వారితో ఏకీభవించి మరల గవర్నమెంటు పాలసీని మార్చే ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను.

*శ్రీ బి. రత్నసభాపతి : అధ్యక్షా ! Joint Select Committee వారికి యీ బిల్లును పంపకమునుపు సభ్యులు చాల సలహాలు యిచ్చారు. ఆ సలహాలలో ముఖ్యమైన వాటిని ప్రభుత్వంగాని Joint Select Committee గాని తీవ్రంగా ఆలోచనచేసి బిల్లులో కూర్చుతారని ఆశించాను. కాని Joint Select Committee నుంచి వచ్చిన రిపోర్టు ప్రథమంలో ప్రవేశపెట్టిన బిల్లుకంటె అధ్వాన్నంగా తయారైనందుకు విచారిస్తున్నాను. ముఖ్యమైన భాషను గురించి ఏదో ఒక

యిదమిద్ధమైన దృక్పథాన్ని ప్రభుత్వంవారు Joint Select Committee లో ఆలోచన చేస్తారనుకున్నాను. ఈనాడు పార్లమెంటుకూడా ఒక కమిటీని వేసినది. దేశం మొత్తంమీద ఏభాష వుండాలి, రాష్ట్రాలలో ఏభాష వుండాలనే అంశంపై తీవ్రంగా ఆలోచనలు జరిపి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. దేశం మొత్తంపైన 1965 వ సంవత్సరానికి ఇంగ్లీషు భాషకు స్వస్తిచెప్పి దేశభాషను ఏర్పరచాలని నిర్ణయించారు. Constituent Assembly కూడా రాజ్యాంగం ఏర్పడిన 15 సంవత్సరాలలోపుగా by stages అన్ని రాష్ట్రాలలోనూ రాష్ట్రి భాషను అమలులో పెడుతూ ప్రభుత్వ యంత్రాంగంలోనే కాక విశ్వ విద్యాలయాలలోనూ కళాశాలలలోనూ, అన్నిచోట్లా రాష్ట్రి భాషకు ప్రాముఖ్యత యిచ్చి ఇంగ్లీషు భాషకు స్వస్తి చెప్పాలనే ఆదేశం యిచ్చింది. కాని కళాశాలలకు సంబంధించిగాని, విశ్వ విద్యాలయములకు సంబంధించిగాని, ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించిగాని యింతవరకు భాషనుగురించి ఏలాంటిచర్యా తీసుకోక పోవడం నిజముగా దురదృష్టకరం. Select Committee లో యీ ప్రసక్తి వచ్చినట్టుకూడా కనిపించలేదు. కాకపోతే ప్రాంతీయ భాషనుగురించి ఒక **dissenting note** ఉన్నది.

భాష అనేది ప్రజాసామాన్యానికి ముఖ్యమైన విషయము. ప్రజలు యే భాష మాట్లాడెదరో ఆ భాషలోనే ప్రభుత్వ యంత్రాంగము పనిచేయ వలసి వుంటుంది. విశ్వవిద్యాలయాలలో research చేయడము గాని సారస్వతము, సాహిత్యము, శాస్త్ర విజ్ఞానము అభివృద్ధిచెందవలెనన్న గాని ప్రజల భాషలోనే యివన్ని జరుగవలసివున్నది. ఇతర దేశాలలో శాస్త్ర విజ్ఞాన పరిశోధనల అభివృద్ధి, విశ్వవిద్యాలయాల అభివృద్ధి, జాతీయవికాసము, స్వభాషలో ప్రభుత్వ యంత్రాంగము, యితర ప్రజా సంస్థలు పనిచేయడము వల్లనే జరిగినవని నేను మీకు ప్రత్యేకించి చెప్పనవసరములేదు. కాని మన దేశములో ప్రత్యేకించి మన రాష్ట్రంలో భాషా ప్రసక్తే రాకపోవడము చాలా విచార కరమైన విషయము. రెండవ విషయమేమంటె, మన దేశములో యూనివర్శిటీస్‌కు సంబంధించినంతవరకు autonomy ప్రసక్తే కానరాదు. ఎన్నో కమిషన్ రిపోర్టులు యిచ్చినారు. రాధాక్రిష్ణన్ కమిషన్, యూనివర్శిటీస్ కమిషన్‌లయొక్క రిపోర్టులుకూడ వున్నవి.

తగు మార్పులు కావాలని ఈ రిపోర్టులు సూచిస్తున్నాయి. ఎప్పుడూ కూడ ప్రభుత్వయంత్రాంగానికి, యూనివర్శిటీలకు సంబంధ ముండకూడదని యూనివర్శిటీలలో రాజకీయాల ప్రవేశమే వుండకూడదని చెప్పినారు. ఆ విధముగా రాజకీయాలకు యూనివర్శిటీలు దూరముగా వుంటేనేగాని కొత్త

పద్ధతులపైన విధానములుపైన కేంద్రీకరించడానికి అవకాశముండదని యీ కమిషన్‌లవారు తెలియజేశారు. యూనివర్శిటీలు ప్రభుత్వమునకు దాసోహముగా వుండడానికి వీలులేదు. వాటికి స్వేచ్ఛ స్వాతంత్రము కావలెను. స్వతంత్రముగా యోచించి విద్యావికాసానికి తోడ్పడే అవకాశము వాటికి యివ్వవలసి వుంటుంది. మన విద్యామంత్రిగారికి యూనివర్శిటీ Life తో చాలా సన్నిహిత సంబంధమున్నది. అట్టివారు యిప్పుడు ఈ విధమయిన నిర్ణయానికి రావడము చాలా శోచనీయము. ఈ రోజు యీ Vice-Chancellor—Pro-Chancellor నియామక విషయములోను Academic Councils యేర్పాటు చేయడములోనూ, మనము యే పద్ధతులు, విధానములు అవలంబించుచున్నామో గమనించాలి. ఇదే విధానాలును చాలావరకు అనుసరించిన బెనారెస్ విశ్వవిద్యాలయముయొక్క గతి యీనా డేవిధముగా యున్నదో గమనించడము అత్యంతావశ్యకము. ఈ వేళ పార్లమెంటులో కూడ యిదే విషయముపై దీర్ఘ చర్చలు సాగుతున్నవి. దీనివలన ప్రభుత్వ యాజమాన్యము క్రింద వున్న విశ్వవిద్యాలయాలలో రాజకీయ ప్రవేశము ఎట్టి అనర్థములు తెచ్చి పెట్టుతుందో కూడ మనము అనుభవముపై తెలుసుకున్నాము. రాజకీయ ప్రమేయము వల్లనే యీ బెనారెస్ యూనివర్శిటీ యొక్క life లో corruption, hibernation అధికమయిపోయిన సంగతి అందరికి తెలిసిన విషయమే. ఈ అనుభవమును దృష్టిలో నుంచుకొని కూడ మన యూనివర్శిటీ బిల్లులో యే మార్పులను తీసుకొనిరాకపోవడము చాలా ఆశ్చర్యకరముగా వున్నది. ఇటువంటి అనుభవములతోనే, ప్రభుత్వము యీ రాష్ట్రంలో వున్న ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా యూనివర్శిటీలను తన గుప్పిటలో నుంచుకొని, తన కిష్టమున్న వ్యక్తులను అచ్చట నియమించి మొత్తము విద్యావికాసమునకే అవకాశము లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నదా అన్న అనుమానము కలుగుచున్నది. ఈ విధముగా చేసేకంటె మరొక పంథాను, అవలంబించితే బాగుండునని నా అభిప్రాయము.

ఇప్పుడున్న మూడు విశ్వవిద్యాలయములకు ముగ్గురు వైస్-ఛాన్సలర్‌లకు అధిక వేతనములు, అనగా 2000 రూ. లు మొదలు 2500 వరకు యిచ్చి ప్రభుత్వము ప్రజాధనమును దుర్వినియోగము చేయుటకంటె యీ మూడు విశ్వవిద్యాలయములను Director of Public Instruction అధికారము క్రింద వుంచినచో అటు ప్రభుత్వమునకు అధికారముంటుంది. ఇటు కొంత డబ్బు మిగల్చడానికి అవకాశము కలుగుతుంది. అందుచేత యీ విషయమును పరిశీలించమని కోరుచున్నాను, అప్పుడు మొత్తము యూనివర్శిటీ life అంతా

కూడా—విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్ల యొక్క జీవితములన్నీ ప్రభుత్వముచేతిలోనే వుండడానికి అవకాశము కలుగగలదు. అప్పుడు వీరందరూ ప్రభుత్వమునకు servants గా వుంటారు. ప్రభుత్వము తన యిచ్ఛవచ్చినట్లు చేయడానికి అవకాశము వుంటుంది. కాని అట్లు చేయుడానికి ప్రభుత్వానికి ధైర్యము, సాహసము లేకపోయిందా అనిపిస్తున్నది. ఇంతవరకు ఆంధ్రలో వున్న మిగతా రెండు యూనివర్శిటీలలో కూడ యీ నామినేట్ చేయడమనే పద్ధతిలేదు. కాని ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్టమును మార్చి, యీ బిల్లును ప్రభుత్వము ప్రవేశపెట్టినది. ఒకప్పుడు మన విద్యామంత్రిగారు యూనివర్శిటీ సెనేట్‌లో మెంబరుగా వుండి వెలిబుచ్చిన అభిప్రాయములకు భిన్నముగా యీ రోజు యీ Vice-Chancellor, Pro-Chancellor ల నియామకము గురించి యీ బిల్లు ప్రవేశపెట్టడము చాలా విచారకరమయిన విషయము. ఇది నిజముగా దురదృష్టకరమయిన విషయము కూడ. ఈ బిల్లు మొట్టమొదట శాసన సభలో ప్రవేశపెట్టినప్పుడు Pro-Chancellor ప్రసక్తి లేదు. ఒక కమిటీని నియమించడము జరిగింది. ఆ కమిటీ Pro-Chancellor గా Chief-Minister వుండాలని సిఫార్సు చేసినా కూడ ప్రభుత్వము అంగీకరించలేదని objects and reasons లో చెప్పడముజరిగింది. ఇది చాలా చిత్తశుద్ధితో ప్రభుత్వము చేసిందనీ దీనివల్ల యూనివర్శిటీ లైఫ్‌లో స్వేచ్ఛ, సంపూర్ణస్వాతంత్ర్య ముండగలదని భావించినాము. కాని యీ రోజున మన ఎదుటనున్నబిల్లు చూచిన ప్రభుత్వము యూనివర్శిటీలను కుడిచేతితో autonomy యిచ్చి యెడమచేతితో తీసుకున్నట్లు కనిపిస్తున్నది. బిల్లు Joint Select Committee కి పోయినప్పటికీ దానిలో కూడ ఈ విషయమై discussion జరిగినట్లు కనుపించదు. వీటినన్నింటిని తీసివేసి Pro-Chancellor గా Chief-Minister వుండాలనే నిబంధన ప్రవేశపెట్టడము జరిగింది. Pro-Chancellor యొక్క functions యేమంటే—Vice-Chancellor శెలవుపై వున్నప్పుడు, అనారోగ్యముగా వున్నప్పుడు Pro-Chancellor, Vice-Chancellor స్థానే యూనివర్శిటీ వ్యవహారములు చూస్తువుండగలరు. Vice-Chancellor సంవత్సరమంతా శెలవులోనో లేక అనారోగ్యముతో బాధపడడమో జరుగుతూనేవుంటుందనుకోండి. అట్టి పరిస్థితులలో ఈ విధానము బలే విచిత్రముగా కనిపిస్తున్నది. ఈ పద్ధతివల్ల ప్రభుత్వమునకు, యీ యూనివర్శిటీపై అధికారము లభిస్తుంది. యూనివర్సిటీ education లో curriculam, syllabus మొత్తము యూనివర్శిటీ దైనందిన వ్యవహారానికి సంబంధించిన అన్ని విషయములపైన ప్రభుత్వము యాజమాన్యమువహిస్తుందన్న విషయము స్పష్టముగా తెలుస్తున్నది. ప్రభుత్వము తన కిష్టమున్న అధ్యాపకులను ప్రొఫెసర్లను నియమించి, రాజకీయఅభిప్రాయాల ప్రకారము యూనివర్శిటీ వ్యవహార

ములో జోక్యము కలిగించుకొనడానికి యీ పద్ధతి తోడ్పడగలదు. ఈ బిల్లు విద్యావ్యాప్తికి యేమాత్రము కూడ తోడ్పడలేదన్న విషయము స్పష్టముగా యీనాడు కనుపిస్తున్నది. ఈ ప్రభుత్వము కొద్దికాలము మాత్రమే వుండ వచ్చును. 1962 తరువాత లేకపోవచ్చును అప్పుడు యింకొక ప్రభుత్వము రావచ్చును. అందుచేత యీ బిల్లును విశాలమయిన దృష్టితో పాస్‌చేయవలసిన యవసరమున్నది. సంకుచితమయిన దృష్టితో ప్రభుత్వ అధికారము చేతిలో వుందికదాయని యీ విధముగా చేయడము సబబుగాదని సుబ్బారావుగారికి నేను మనవిచేస్తున్నాను అంతేగాని నేను దానివల్ల పొందే ప్రయోజనమేమీ లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారావు (హిందూపూర్ - జనరల్) : Chief Minister అని లేదు అందులో.

*Mr. Speaker* : Please do not disturb the other hon'ble Member while he is speaking. I will not allow such things.

శ్రీ బి. రత్నసభాపతి : మరొక provision కూడ వున్నది. అది 'creed' అన్న పదము. ఉద్యోగాలు యిచ్చేటప్పుడు మతానికిగాని, జాతికిగాని, సెక్సుకు గాని సంబంధము లేకుండా ఉండడానికి ఒక క్లాజు పెట్టినారు. 'Creed' అన్న పదముకూడ బాగుంటుందనే ఉద్దేశంతో పెట్టినారు. కాని ఆ 'creed' అన్న పదము, యీ బిల్లు Joint Select Committee కి పోయినతరువాత, ఆ పదానికి అనేక అర్థములు వస్తాయనో, లేక ప్రభుత్వమునకు విరుద్ధముగా యీ పదము వుపయోగింపబడుతుంది అనే అనుమానము వుండుటచేతనో 'creed' అన్న పదము ఏదో political back ground తోనే తీసివేయడము జరిగింది. కేవలము యేదో ఒక రాజకీయాభిప్రాయాన్ని కలిగివున్నంత మాత్రాన యూనివర్శిటీలో ఉద్యోగిగా, అధ్యాపకునిగా, ప్రొఫెసరుగా పనిచేయడానికి అనర్హుడు కాదని ప్రతిపక్ష సభ్యులే కాకుండా ప్రభుత్వ పక్షమువారే అనేకులు చెప్పినారు. ఒక position లో వున్న ఉద్యోగి తన power ను abuse చేసి, రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకున్నా తప్పు అవుతుంది. కాని వ్యక్తి ఏదో ఒక రాజకీయ అభిప్రాయాన్ని పెట్టుకొనడము తప్పు కాదు. ఉదాహరణకు బ్రిటిష్ యూనివర్శిటీలో ప్రొఫెసర్ లాస్కీ వున్నారు. ఆయన పెద్ద స్థానములు ఆక్రమించినారు. అదే సమయములో అతను లేబర్ పార్టీ Chairman గా కూడ పనిచేస్తూ వచ్చినారు. ఈవిధముగా అవకాశాలు ప్రపంచములోని యితర దేశాలలోకూడ చాల వున్నవి.

వారు తమ అభిప్రాయములను ఉపన్యాసముల మూలముగా కాని political parties కు leadership వహించి, ప్రచారము చేయడానికి అవకాశములున్నవి. వారి ఉపన్యాసములను విద్యాలయాలలో విద్యార్థులలో గాని, University లలో గాని రాజకీయ అభిప్రాయములను ప్రచారము చేయ కూడదని నిర్ణయించుకొన్నారు. University campus కు వెలుపల ప్రచారము చేసుకొనడముగాని, పుస్తకాలు వ్రాయడముగాని, పత్రికలకు వారి సలహాలు యివ్వడముగాని తప్పులేదనే ఉద్దేశ్యముతో సంప్రదాయాన్ని అనుసరిస్తూ వచ్చారు. అటువంటి స్వేచ్ఛను తీసివేశారు. రాజకీయ అభిప్రా యాలు కలవారు విశ్వవిద్యాలయములలో చేరడానికి అవకాశము లేనప్పటికి, "Creed" అనే పదాన్ని కూడ అధికారములలో ఉన్నవారు స్వేచ్ఛగా ఉపయోగిస్తారనే అనుమానముతో తీసివేయడము జరిగింది. ఇది Joint Select Committee కి పోయివచ్చిన తరువాత అనేకములైన మార్పులు లేకుండా పోయింది. ఈ బిల్లు కొంతమంది వ్యక్తులకు, పార్టీకి ఉపయోగపడునట్లుగా తయారై పోయింది. కాని ఒక సత్సంప్రదాయాన్ని పర్చరచే విధానం తయారు కాలేదు. ఈ బిల్లుకు రేపో మరునాడో amendments కూడ propose చేయబో తున్నారు. ప్రభుత్వమునకు ఒక మనవిచేస్తున్నాను. Select కమిటీ ఏ నిర్ణయాలు చేసినప్పటికిని language విషయములోను, విశ్వవిద్యాలయముయొక్క autonomy కి సంబంధించినంతవరకు, రాజకీయ అభిప్రాయాలను ప్రవేశపెట్టిన 'creed' విషయము సుదీర్ఘముగా ఆలోచించి amendment ను ఒప్పుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

*Smt. Masooma Begum*: Mr. Speaker, Sir, the House has been at the Osmania University Bill for the last three days . . at it, in the literal sense of the word.

Criticisms on some recommendations of the Joint Select Committee have been made.

The Bill was taken up clause by clause at a meeting of the Senate and some amendments sent by the Teachers' Association, were considered and adopted by a majority of votes, among them being the deletion of the post of Pro-Chancellor and the duration of the period of the Vice-Chancellor to be reduced to 3 years instead of five. These recommendations were then sent to Government, and hence the deletion of "Pro-Chancellor" from the Bill that was circulated later, for

which much criticism was made here. When this August Body referred the Bill to Joint Select Committee again every clause was gone into and examined, and it was felt that the post of Pro-Chancellor should be retained, as all other Universites had it. It is not a paid post as can be seen by the definition given in the Bill. It is only when the Chancellor is absent that the Pro-Chancellor takes his place on occasions of convocation or other University Committee meetings. Likewise also, the period of the Vice-Chancellor was left at 5 years instead of 3, as it was felt that this was necessary for the smooth and efficient running of the University and only fair to the person chosen as such to show his ability and capacity for administration.

Some hon. Members have suggested that Telugu should be made the medium. I would only say: Does the disintegration of States on linguistic basis mean that we should get into narrow grooves and take a parochial approach and not help in building greater India? One of the three Universities might in future, when all facilities are provided, adopt Telugu as its medium.

The Education Minister and Vice-Chancellor of the Osmania University, Sri Mehdi Yar Jung, while delivering the Convocation address of the Andhra University in 1941 said—I will quote his words:

> "The Osmania University has taken the bold step of adopting Urdu as its medium of instruction, its adoption is one more step towards the evolution of a common lingua franca. I would not therefore be surprised if the Andhra University were found one day to have adopted Telugu as its medium of instruction. You would find the change conducive to original thought among the students and it would lead more surely to the realisation of your educational ideals".

A University, Sir, should help in the national progress as well as promote better international understanding. As we have just changed over to English in the Osmania University, I would suggest that we should leave it at that.

Again and again, it has been stressed that the University should be an autonomous body. But does that mean the election of the Vice-Chancellor's post? There are certain selection posts and this is one of them. For such posts, academic qualifications and ability are given preference to seniority. Election of such posts will naturally mean parties and controversies and bitter feelings and certainly will interfere in its autonomy. Dr. Radhakrishna, explaining the autonomy of a University, says:

> "By 'autonomy', I mean safety from encroachment from either Government or political parties. This is the only way of preserving sound academic traditions".

Mrs. Naidu rightly called him a "man of words and wisdom".

Therefore, Sir, I think the House should adopt the Joint Select Committee's Report on the Osmania University Bill, as amended.

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అధ్యక్షా, ఈ బిల్లుద్వారా మనము రాష్ట్రములో ఉన్నత విద్యావిధానము యే స్థితిలో వున్నదీ, వుండవలసి వున్నదీ, విద్యను ఎవరి అధీనములో వుంచవలసినదీ, అధికారులు ఎవరు అనే విషయములను మనము చర్చించుకొంటున్నాము. మనము ఏవిధానము అమలు జరిపినా, అది సభవారి అందరి ఆమోదముతోనే జరుగుతోంది. కాని కొద్దిమంది ప్రయత్నమువల్లనే జరుగుతోందని భావిస్తున్నట్లు కనపడుతున్నది ఈ సభలో ఏ తీర్మానము జరిగినా majority పార్టీ సభ్యులయిన కాంగ్రెసు వారే బాధ్యులు. ఆ బాధ్యత వారియందు వున్నట్లు మరచిపోయి అనేక విధాలుగా ఉపన్యాసములు కాంగ్రెసువారినుంచి వస్తూంటే దానికి ఎవరు బాధ్యులో నాకు సందేహము కలుగుతున్నది. Cabinet లేక పార్టీయా దానికి బాధ్యులు? Cabinet వారే బాధ్యులు అంటే ఆ పార్టీవారందరు బాధ్యులే అని మాఅభిప్రాయము. దానికిఆపార్టీ వారు ఆ తీర్పుచేసినట్లయితే ఇది ఈసభ ఎదుటకు రావడానికి అవకాశము లేదు. ఏ అభిప్రాయము వెలిబుచ్చినా, ఏ తీర్మానము చేసినా దానికి బాధ్యులు కాంగ్రెసు వారే. ఆ పార్టీవారిలో కొందరు నిరసించడము చూస్తే నాకు ఆశ్చర్యముగా వుంది. నిరసించినవారు support చేస్తారా, లేక వ్యతిరేకిస్తారా అన్నది గొప్ప ప్రశ్న. ఇటువంటి విషయాలలో కాంగ్రెసు వ్యతిరేకించడము అనుచితమని నా అభిప్రాయము. పార్లమెంటరీ democracy

నుంచి మనము ఇంకా నేర్చుకోవలసి వున్నది. దానిని ప్రతిఘటించవలసిన వారు మాబోటివారు. Support చేయవలసినవారు majority పార్టీవారు. అటువంటి సాంప్రదాయము ఏర్పడుతుందని ఆశిస్తున్నాము. ఇప్పుడు ఇక్కడ జరుగుతున్న ఉపన్యాసము వింటూవుంటే ఏదో ప్రమాదము మనదేశమునకు రాబోతుందని నాకు అభిప్రాయము కలుగుతున్నది. గవర్నమెంటు ఈ University లలో తమ రాజకీయాలను చొప్పించి తమ చేతులలో పెట్టుకొన డానికి ప్రయత్నిస్తున్నట్లు కనపడుతున్నది. శాంతంగా మనం విచారించుదాము. పొలిటికల్ రీజన్సు అంటే ఏమిటి? ఈ గవర్నమెంటువారు స్థిరంగా యిట్లాగే అధికారం చెలాయిస్తూ, సర్వకాల సర్వావస్థలయందు వీరే ఉండవలెననే అభి ప్రాయం - పొలిటికల్ రీజనా? అంతకంటే, వేరే రీజను నాకు కనపడుట లేదు. ఇది యీ యూనివర్శిటీల విషయంలో ఏ ప్రకారం సాధించవచ్చునో యోచిస్తే, యీ అభిప్రాయాలలో ఏదైనా సత్యం ఉన్నదా, లేదా, అనేది తెలుతుంది. వైస్-ఛాన్సలరుగా మనవాడు ఉంటాడుకాబట్టి, వైస్-ఛాన్సలరు ద్వారా ఉద్యోగస్థులు అంతా మనవారని, ప్రొఫెసర్సు మనవారని, వారు తర్ఫీదుచేసే విద్యార్థులంతా మనవారనే, అభిప్రాయం ఉంటే, ఆ అభి ప్రాయం సమంజసమా? ఈ అభిప్రాయంప్రకారం జరుగుతుందా? ఆ విధంగా విద్యార్థులను లోబరచుకొని వారిద్వారా ఎలెక్షన్సు జరిపించుకొని తమ అధి కారం శాశ్వతంగా ఉండడానికి ప్రయత్నం చేస్తున్నారని చెబుదామా? అది సాధ్యమా? ఈకాలం విద్యార్థులు తల్లిదండ్రుల మాటే వినుటలేదు, పెద్దవారి మాటే వినుటలేదు. అటువంటివారిని ఒక రీతిగా తీసుకువచ్చి 'మేము చెప్పినట్లు వినాలి, మా చెప్పుచేతల్లో ఉండాలి' అని చెప్పుటకు సాధ్యమా? ఛాన్సలరుగా గవర్నరు ఉంటాడు. కాన్‌స్టిట్యూషన్‌లో గవర్నరు అనే ఒక అధికారిని పెట్టు టకు ఏమికారణం? వారు ఒకరి అధీనంలో ఉండాలని అభిప్రాయమా? లేక ఏపార్టీకి అధీనంకాకుండా అన్ని పార్టీలకు అతీతుడై అన్ని పార్టీల గౌరవాన్ని కాపాడాలని పెట్టిన సంస్థయా అది? గవర్నరు ఏ ఒక్క పార్టీకో సర్వ కాల సర్వావస్థలయందు లోబడి ఉంటాడని చెప్పడము సమంజసంకాదు. డెమోక్రసీలో గవర్నరు అన్ని పార్టీలయొక్క గౌరవాన్ని కాపాడే ఒక వ్యక్తిగా ఉండాలనే కోరిక ఏర్పడవలసినదిపోయి, అన్ని పార్టీలకు అతీతుడుగా ఉండాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చకుండా, గవర్నరు, Cabinet చెప్పినట్లు చేస్తాడని అనుకొనుట సమంజసం కాదు.

నన్ను మన్నించినట్లయితే తమరిని (స్పీకరును) నేను ఒక ఉదహారణగా తీసుకుంటాను. మీరు ఆ అధ్యక్ష పీఠములో ఎవరియొక్క సహాయంతో

కూర్చున్నారు? ముఖ్యంగా కాంగ్రెసుపార్టీ సహాయంతో కూర్చున్నారు. మేమంతా సహాయం చేశామనుకోండి. ముఖ్యంగా కాంగ్రెసుపార్టీసహాయంతో మిమ్ములను ఆ స్థానంలో కూర్చోపెట్టారు. ఆ కారణంవల్ల మీరు కాంగ్రెసుపార్టీకి భృత్యులా? మేమంతా మీ యొక్క శత్రువులమా? మీరు నిర్వహించే కార్యక్రమమంతా మాకు విరుద్ధంగా చేస్తున్నారా? మీయందు మాకు నమ్మకం లేకపోతే ఎట్లా జరుగుతుంది? మీ యావజ్జీవితం కాంగ్రెసుకు త్యాగం చేశారు. అటువంటి మీరు ఆ స్థానములో ఉన్నప్పుడు కాంగ్రెసువారు చేసినది తప్పు అయినట్లయితే నిరభ్యంతరంగా, మొఖమాటంలేకుండా చెప్పవలసిన భారం మీమీద ఉన్నది. ఆ ప్రకారం నిర్వహిస్తున్నారని మాకు ధైర్యం ఉన్నది. నమ్మకం ఉన్నది. అదేవిధంగా నెహ్రూగారు కూడ చెప్పారు—గవర్నర్సు **figure heads** గా ఉండకూడదని, ఎవరైనా తప్పుచేస్తే, ఆ తప్పుదిద్దే అధికారం కూడ పెట్టుకొనవలెనని నెహ్రూగారు చెబుతున్నారు. కాబట్టి గవర్నరు అనే వారు అన్ని పార్టీలకు సమానంగా, అన్ని పార్టీల హక్కులకు భంగంలేకుండా బాధ్యతాయుతంగా నడుచుకొనవలసిన ఒక వ్యక్తి అనే అభిప్రాయం మన దేశంలో ఏర్పడవలెనని నా కోరిక. ఆ ప్రకారం ఏర్పడినప్పుడు మనం ఏమీ భయపడవలసిన అవసరం లేదు. గవర్నరు ఛాన్సలరయితే ఏమి చేస్తాడు? ప్రభుత్వం యొక్క యిష్టప్రకారం నడుచుకొంటారని అనుకొనుటకు ఏవిధమైన ఆస్కారంలేదు. యూనివర్సిటీలో గవర్నమెంటుకు ఏమి కావాలి? వారు ఏమిలాభం పొందాలి? ఛాన్సలరు గాని, వైస్-ఛాన్సలరు గాని గవర్నమెంటుకు ఏమి చేయగలరు? ఏమైనా కొంచెం జోక్యంఉంటే ఆ జోక్యంవల్ల మన విద్యావిధానం చెడిపోతుందని గాని మనమంతా వారికి దాసులమైపోతామని గాని అనుకొనుటకు ఆస్కారం లేదని సవినయంగా మనవిచేస్తున్నాను. గవర్నరు ఛాన్సలరు కావడం చాల మంచిది. గవర్నరు అన్ని పార్టీలకు కావలసినవాడు. అన్నిపార్టీల హక్కులకు భంగంలేకుండ వ్యవహరించగలడనే నమ్మకంతో అతనిని పెట్టాలనే అభిప్రాయం ఈ బిల్లులో ఉన్నదని మనవిచేస్తున్నాను.

**Executive Head** గా **Vice-Chancellor** ఉంటాడు. కార్యభారం అంతా ఆయనమీద ఉంటుంది. వైస్ ఛాన్సలరు ఎలక్షనుద్వారా రావాలా, లేక నామినేషన్ పద్ధతా అనేది యిప్పుడు ముఖ్యమైన వివాదంగా ఉన్నది. ఈ విషయమై అనుభవవేత్తలు, విద్యావేత్తలు తమ అభిప్రాయం యిచ్చియున్నారు. మన అనుభవంలో చూచినాకూడ అందరికంటె అతీతవ్యక్తులు ఉన్నకాలంలో ఎలెక్షనువలన ప్రమాదంలేకపోయెడిది. శ్రీ సి. ఆర్. రెడ్డిగారు, రాధాకృష్ణణగారు — అటువంటివారు ఉన్నప్పుడు ఏ విధమైన భేదములేకుండ

అందరూ ఒక్కుమ్మడిగా పనిచేశారు. కాని ఆ అంతస్తులు యిప్పుడు కొంత తగ్గినవి. "నీవు ఎందుకు ఉండకూడదు?" "నేను ఎందుకు ఉండకూడదు?" అనే పరిస్థితులలో ఎలెక్షన్సు జరిపితే వివాదాలు రాకపోవు. ఒకరికొకరు తగవులాడుకుంటూ చేసుకొనటమా, లేక యిటువంటి వివాదాలకు ఆస్కారము లేకుండా చేసుకొనడమా అనేది పాయింట్. సేనేట్ అధికారాలు తీసివేయాలని, తీసివేసినందువల్ల లాభం ఉందనే అభిప్రాయం ఎవరికీ ఉంటుందని నేను అనుకోను. ఇక్కడ మనమంతా ఎలెక్టు అయి వచ్చాము. మనకు లోకానుభవము, దేశసేవ చేయాలనే దీక్ష, మంచిజ్ఞానము ఉంటే చాలు, అంతేగాని యితర విధమైన స్పెషల్ క్వాలిఫికేషన్సు అక్కరలేదు. ఇటువంటి సభకు ప్రజాస్వామ్యపద్ధతి ననుసరించి ఎలెక్షన్సు పెట్టితే ప్రమాదంలేదు కొంచెం లోకజ్ఞానం, అనుభవం దేశసేవ చేయాలనే అభిప్రాయం ఉన్నవారు వస్తేచాలు. ఇక్కడి కార్యక్రమం సక్రమంగా జరుగుతుంది. కాని విశ్వవిద్యాలయాలలో విద్యావేత్తలు ఉండాలి; విద్యావిధానం ఏ విధంగా ఉండాలి, ఏ విధంగా బోధించాలి అనే విషయాలు బాగా తెలిసినవారు కావాలి. అటువంటివారికొరకు మనం ఎలెక్షన్స్ పెడతామా? విద్యావిషయాలలో ఎవరు పండితులో, ఎవరికి ఎక్కువ అర్హత ఉంటుందో విచారించవలెనుగాని ఎలెక్షన్ పద్ధతి కావాలంటే కష్టం. విద్యార్థులను "మీకు ఎవరు ప్రొఫెసరుగా ఉండాలి" అని అడిగితే "మాకు మార్కులు ఎవరు ఎక్కువ వేస్తే వారు, మేము కాపీకొడితే ఎవరు ఊరుకుంటే వారు కావాలి" అంటారు. "మేముచేసే అక్రమాలు ఎవరు ఒప్పుకుంటే వారు కావాలి" అనే టటువంటివారికి ఎలెక్షను ఒప్పుకొంటామా? కాబట్టి ఏ సందర్భంలో ఎలెక్షన్సు కావలెనో, ఎంతవరకు డెమోక్రటిక్ పద్ధతిలో పోవలెనో, ఆవిషయంకూడ మనం ఆలోచించాలి. మన యింట్లో మన వ్యవహారాలు నిర్వహించుకొనేటప్పుడు, అవసరమయితే మన పిల్లలను దండించుకుంటాము. కాని పిల్లలు చెప్పినట్లు మనం చేయాలనే పద్ధతి పెట్టుకుంటామా? కాబట్టి బుద్ధికలవారు, జ్ఞానంకలవారు యితరులను శిక్షించే అధికారం వారికి ఉండవలసి ఉంటుంది. అదేవిధంగా **specialised knowledge** ఉన్నవారు, ఇంజనీర్సు, విద్యావేత్తలు కావలసి యుంటుంది. వారికొరకు ఎలెక్షన్స్ పెడతామా? ఈ విషయంలో రాధాకృష్ణన్ గారి రిపోర్టుగురించి అనేక పొరపాటు అభిప్రాయాలు ఉన్నవని నా అభిప్రాయం. వారు నిష్కర్షగా వైస్-ఛాన్సలరు ఎలెక్షను పెట్టవద్దని స్పష్టంగా చెప్పారు:

"Open canvassing and voting for rival candidates may have been tolerable while the post was not much more than a compliment which the University could bestow, though even so it was undignified and led to the formation of factions. But as a means of securing a

man of character and reputation for an arduous and highly skilled service it is, to put it bluntly, disastrous folly. So far as we know no other country chooses the heads of its Universities by such methods.

After careful consideration, we reject this idea, feeling in the first place that a Vice-Chancellor for whose appointment the University is responsible will find it easier to gain the respect and confidence of his colleagues; and secondly, that it is really a part of a University's duty to learn how to choose its own Vice-Chancellor wisely and that therefore to deprive it of this duty would be a counsel of despair. But we recommend that certain safeguards in the method of choosing the Vice-Chancellor should be laid down by each University in its Statutes:

1. The Chancellor should appoint the Vice-Chancellor upon the recommendation of the Executive.
2. The Executive should send forward one name only to the Chancellor. He can of course refer the name back but cannot initiate the appointment himself.
3. The Executive should be charged to maintain strict privacy in their deliberations concerning the appointment.

"సెనేట్‌లో ఓపెన్ కేన్వాస్‌కు చోటివ్వకూడదు; అది ఎగ్జిక్యూటివ్ చేయాలి. సిండికేట్ చేయవలెను. సిండికేట్‌లోకూడా యీ ఓపెన్ కేన్వాసింగ్ కూడదు" అని ఆయన అభిప్రాయము.

"The whole idea of 'standing as a candidate' for Vice-Chancellorship must be suppressed. The Executive must in no way limit considering the names of would be candidates; on the contrary they should regard a man's declared intention of seeking Vice-Chancellorship as *prima Facie* evidence of his unfitness for the post."

ఆయన ఏమి చెప్పారంటే ఎగ్జిక్యూటివ్ చేతిలో పెట్టుకోండి. ఎవరిని పెట్టవచ్చునో అడగండి. కాండిడేట్స్‌ను పిలవవద్దు. కేండిడేట్స్ అప్లికేషన్స

తీసుకోవద్దు. "మీరు పెద్దవారు" అని చెప్పే అధికారం సిండికేట్‌కు ఉండాలి. వారు చేసిన తీర్మానాన్ని ఛాన్సలర్‌గారు ఒప్పుకోవలసి ఉన్నది — అని అన్నారు అదీ వారు చెప్పింది కాబట్టి ఎలక్షన్ పెట్టమని వారు చెప్ప లేదు "మీరు పెట్టుకోండి అధికారం — కొన్ని హద్దులకు లోబడి మీరు ఆ అధికారాన్ని చెలాయించండి"అని అన్నారు. ఇదే వారు చెప్పిన అభిప్రాయము, ఆ అధికారము సెనేటుకు కాదు, సిండికేటుకు ఇవ్వమన్నారు. ఇప్పుడు ఆ అధికారం సిండికేట్‌కే ఉంది సిండికేట్ నేరుగా, ప్రత్యక్షంగా, ఫలానావారు వైస్ ఛాన్సలరుగా ఉండాలని చెప్పక వారు ఎవరైనా ముగ్గురి పేర్లను ఇస్తే, ఆ ముగ్గురిలో ఒకరిని వైస్ ఛాన్సలర్‌గా, ఛాన్సలర్‌గారు నామినేట్ చేస్తారని యీ బిల్లులో ఉన్నది. అది సక్రమంగా ఉన్నది. అట్లుగాక, సిండికేట్‌కు నేరుగా వైస్ ఛాన్సలర్‌ను ఎన్నుకొనే అవకాశం ఇస్తే, అక్కడకూడా ఓపెన్ కేన్‌వాసింగ్ జరగవచ్చును. అందుచేత యీ బిల్లులో ఆ విధంగా పెట్టడం జరిగింది. అది further safeguard తప్ప వేరుకాదు. దీనివల్ల ఎగ్జిక్యూటివ్ యొక్క అధికారాన్ని తీసివేయలేదు.

ఢిల్లీ యూనివర్సిటీకి రాధాకృష్ణన్‌గారు ఛాన్సలర్ అనుకొంటాను. వారు ఛాన్సలర్‌గా ఉన్న ఆ ఢిల్లీ యూనివర్శిటీలో యీ పద్ధతి ఉన్నది. దానిని బట్టి, యీ పద్ధతిని రాధాకృష్ణన్‌గారు ఒప్పుకొన్నారని అందామా ? ఒప్పుకోలేదని అందామా ? ఎగ్జిక్యూటివ్‌కు యీ అధికారం ఉండాలనిచెప్పి, ఎగ్జిక్యూటివ్ అధికారాన్ని యీవిధంగా చెలాయిస్తే బాగుంటుందని వారే ఒప్పుకొన్నట్లు మనం ఊహించవచ్చును. బహుశః వారు నిజంగా ఒప్పుకొన్నారేమో మనకు తెలియదు గాని, వారు ఛాన్సలర్‌గా ఉన్న యూనివర్శిటీలో, యీ విధానం అమలుజరుగుతున్నప్పుడు, యీ విధానం వారి ఆమోదంతోనే జరుగుతున్నట్లు అనుకోవచ్చు. ఓపెన్ కేన్‌వాసింగ్ కూడదు అనేది రాధాకృష్ణన్ అభిప్రాయము. "సెనేటుకు యీ అధికారము ఉండకూడదు; సిండికేట్‌కు యీ అధికారం ఉండవలసింది. సిండికేట్ వారు యీ అధికారాన్ని కొన్ని హద్దులకు లోబడి చెలాయించవచ్చును;" అని వారు తమ అభిప్రాయాన్ని చెప్పారు అని మనం అనుకోవచ్చును. వారియొక్క ఆమోదముతో ఢిల్లీ యూనివర్శిటీలో యీ విధానము ఉన్నదని స్పష్టము అవుతున్నది. కాబట్టి ఆ విధంగా మనం అనుసరించినదాంట్లో ఏమీ చెడులేదు వైస్-ఛాన్సలర్‌ను నామినేట్ చేస్తే, ఆయన గవర్నమెంటుకు ఏదో సహాయం చేస్తారని చెప్పటం కేవలం ఒక అపోహ మాత్రమే. అటువంటి అపోహకు మనం ఎడం ఇవ్వకూడదని నా మనవి. కనుక యీ వైస్ ఛాన్సలర్‌ను యీ ప్రకారంగా, కొంత సెలక్షన్,

కొంత ఎలక్షన్ పెట్టి చేయటమే ఉత్తమమైన మార్గముగా నాకు తోస్తున్నది. ఎలక్షన్స్ ద్వారా పదవిలోకి వచ్చినవారి అనుభవాలు నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను. ఏ సంస్థకైనా ప్రెసిడెంటుగా ఎన్నుకోబడినవాడు, ఆ సంస్థపట్ల అభిమానంతో పని చేయాలంటే చాల కష్టముగా ఉన్నది. ఈ పరిస్థితి మునిసిపాలిటీలలో, డిస్ట్రిక్ట్స్ బోర్డ్సులో, పంచాయతీలలో కూడ నూస్తున్నాము. ఒక పంచాయితీలో ఏ విధమైన వ్యవహారం వచ్చినా, ఆ పంచాయితీకి ఎన్నుకోబడిన ప్రెసిడెంటుపై వత్తిడిరావటము; దానివల్ల ప్రెసిడెంటు తన ఇష్టప్రకారము తన కార్యము చేయకుండా పోవటము, అందు మీదట అతనిపై "నో కాన్ఫిడెన్స్ మోషన్" రావటము, అతడు నానా అవస్థలు పడటము జరుగుతున్నది. దాని వల్ల, మన డిస్ట్రిక్టుబోర్డు, మునిసిపాలిటీలు, పంచాయితీలలో ఏ విధమైన పనులు చేయటానికి సాధ్యములేకుండా పోతున్నది. నేను కూడ ప్రత్యక్షంగా అనుభవించి ఉన్నాను. నా ఇష్టప్రకారము పనిచేయటానికి అవకాశం లేకుండా ఎవరో చేసిన వత్తిడికి పనిచేసే అవకాశాలు కనుపించాయి. మన సమాజంలో అందరు తమ తమ విద్యుక్త ధర్మం చక్కగా నేర్చుకొని, ప్రసిడెంటు పైన ఎటువంటి విషయాలలో వత్తిడి చేయవలెనో, ఎటువంటి విషయాలలో వత్తిడి చేయకూడదో తెలుసుకొన్న తర్వాత యీ ఎలక్షను ప్రిన్సిపుల్ ప్రవేశపెట్టితే మంచిది—ఇంకా కొద్దికాలం పోయినతర్వాత మనం సర్వత్రా యీ ఎలక్షన్ ప్రిన్సిపుల్ పెట్టుకోవచ్చును. కాని ప్రస్తుతమున్న పరిస్థితులలో ఎన్నిక విధానం కూడదు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియామకం ఇప్పుడు ఆంధ్ర యూనివర్శిటీలో జరుగుతున్న ప్రకారం జరపవలసినదని అంటున్నారు. వైస్ ఛాన్సలర్ ఎన్నిక విషయంలో ఇంతవరకు ఆంధ్ర యూనివర్శిటీలో చక్కగానే జరుగుతున్నది—కాని రేపు ఏమవుతుందో చెప్పలేము. మొన్న వెంకటేశ్వర యూనివర్శిటీలో ఏమి జరిగింది? అక్కడ ఏమి జరిగిందో మనకు తెలియదా? అక్కడ వైస్ ఛాన్సలర్ కొరకు ఎవరెవరు ప్రయత్నంచేశారో, ఎంత కొట్లాట అయిందో ప్రత్యక్షంగా మనము చూశాము. చిట్ట చివరకు అక్కడ రచ్చలేకుండా చేయటానికి బ్రహ్మ దిగివచ్చాడు. వెంకటేశ్వర యూనివర్శిటీలో జరిగిన విషయము మనము చూశాము. కాబట్టి ఆ యూనివర్శిటీలోని పద్ధతి ఈ యూనివర్సిటీలో పెట్టుకోవటం మంచిదికాదు. అటువంటి నష్టములు, లోపములు లేకుండా, చక్కగా సక్రమ మార్గంలో చేయటానికి ప్రయత్నం చేయాలి. నేను ఏదో గవర్నమెంటు పక్షమున చెప్పటంలేదు. నిష్పక్షపాతంగా, నా మనస్సులో ఉన్న అభిప్రాయము చెబుతున్నాను.

ప్రోఛాన్సలర్ గురించి మొట్టమొదట బిల్లులో "ఛాన్సలరు లేనపుడు, ప్రోఛాన్సలర్, ఆయన అధికారమంతా చెలాయించవచ్చు"నని ఉంది. ఇప్పుడు

దానిని తీసివేసి, "ఛాన్సలర్ లేనప్పుడు, ఆయన కుర్చీలో ప్రోఛాన్సలర్ కూర్చోవచ్చు" అని పెట్టారు— అంతకు తప్ప ప్రోఛాన్సలర్‌కు అధికారం లేదు. సిండికేటుకు ఆయన మెంబరు కాదు. సెనేట్‌లో మాత్రం ఆయన మెంబరు. "ప్రోఛాన్సలర్ ఎందుకు ?" అని అడిగితే "స్పీకరు ఉండగా డిప్యూటీ స్పీకరు ఎందుకు ? డిప్యూటీ స్పీకరు ఉండగా పేనల్ ఆఫ్ చైర్‌మన్ ఎందుకు ?" అని అడిగినట్లు అవుతుంది— ఆ విధంగా ఆలోచించే విధానం మంచిదికాదు— గౌరవము కలిగిన ఒక మనిషిని ప్రోఛాన్సలర్‌గా వేస్తే, ఫలానావారు మాకు ప్రోఛాన్సలర్ అని చెప్పుకోవటమేగాక, వారివల్ల మన యూనివర్శిటీకి గౌరవము పెరగవచ్చును ; అనే ఉద్దేశంతో యీ 'ప్రోఛాన్సలర్'ను పెట్టారు గాని, యీ ప్రోఛాన్సలర్ వల్ల గవర్నమెంటుకు ఏదో లాభం కలుగుతుందని వుద్దేశపడటం సరైందికాదు. ఒకవేళ గవర్నమెంటు ఆ ప్రకారంగా అక్రమంగా ప్రవేశించటానికి ప్రయత్నంచేస్తే వారిని సరిదిద్ది, క్రమమైన మార్గంలో పెట్టి, యీ యూనివర్శిటీని చక్కగా నడిపించే శక్తి మనకు ఉన్నది. ఆ ధైర్యము నాకు ఉన్నది. గవర్నర్‌గాని, గవర్నమెంటుగాని, వైస్ ఛాన్సలరుగాని ఇటువంటి మహా గొప్ప సంస్థలో విశృంఖలంగా వారి ఇష్టప్రకారం నడుస్తూంటే, మనమంతా గాజులు తొడుక్కుని ఉన్నామా ? కనుక మనం భయ పడవలసిన పనిలేదు.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : గాజులు తొడుక్కోవటమంటే ఏమిటండి ?

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : నేను క్షమాపణ వేడుకొంటున్నాను. ఆమాట లోకోక్తిగా వచ్చింది. మన సోదరీమణులు వీరత్వంలో, శూరత్వంలో మనకంటే మించిపోయారు. వీరత్వం, శూరత్వంలో వారిని కించపర్చటంకాదు. ఆ మాట లోకోక్తిగా చెప్పాను—ఆ మాటకు వారు తప్పుగా తలంచవద్దని ప్రార్థిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*Sri S. Ranganatha Mudaliar (Ramakrishnarajupet)*: Mr. Speaker, Sir, After the leader of our party has spoken at great length on the Osmania University Bill, I am afraid I may not be able to say much, but inasmuch as I have been given an opportunity to speak, I shall confine myself to a few observations on points as may not have been covered by Sri Ramakrishnaraju.

I have been listening very carefully to the speeches so far made by certain hon. Members. So far as I have been able to see, I find that much passion and emphasis and projection of party view-points have been

much in evidence. I am not able to see how the provisions of the Bill are undemocratic or reactionary, nor am I convinced that the provisions of the Bill are likely to endanger the autonomy of the University.

Three main objections have been pointed out by the hon. Members. The first objection relates to the Pro-Chancellorship. I am not able to see what harm there could be for a University to have a Pro-Chancellor. The Pro-Chancellor, as Sri Ramakrishna Raju has pointed out, is not invested with any extraordinary powers; he is more in the nature of a figure-head and intended to grace occasions like convocation assembly and to grace by his presence such of the senate meetings where the Vice-Chancellor, for valid reasons, is not able to be present. Other Universities, I have heard, are having this post. Madras, for example, is having the Education Minister as the Pro-Chancellor; the Andhra University also has got this Office. Evidently the Bill aims at securing uniformity in all the Universities and therefore they have sought to introduce this Office in the Osmania University also. It is in keeping with the dignity of the University to have a dignatory like the Pro-Chancellor and I do not see any force in the objection to having the Pro-Chancellor inasmuch as he has no powers and there is no danger of the executive encroaching upon the independence of the University through that Officer The Chief Minister might be the Pro-Chancellor or the Education Minister might be the Pro-Chancellor, The Education Minister of Madras has been the Pro-Chancellor of the Madras University and there is nothing derogatory to the autonomy of that University by the presence of the Pro-Chancellor. I am not able to see why in this Bill provision has not been made for the Education Minister being the Pro-Chancellor inasmuch as the Education Minister is the Pro-Chancellor of the Andhra University. I commend to the Government reconsideration of this question. Instead of having some other person, why not the Education Minister be the Pro-Chancellor?

The second of the objections, which is the crux of the objections, relates to the method of appointment of the Vice-Chancellor. The Bill provides for the appointment of that Officer from a panel of three persons to be

selected by a Committee of three of whom two shall be members of the Syndicate and one a member chosen by the Governor. From the provisions relating to the composition of the Syndicate, I am able to see that both the elective principle and the principle of nomination are combined. The predominant element of that body are academicians and only a small percentage of the members are persons that come under nomination and such a body is expected, when it is asked to appoint a Committee of three not connected with the University, to appoint men of outstanding merit either as educationists or as politicians–I mean, not politicians but statesmen–who would act in the best interests of the University. Two of the members of the Committee will be selected by the Syndicate and one by the Governor; the Governor is not going to nominate any and everybody as a Member. And one would expect the panel to be selected by the three people to consist of men of outstanding merit who are fit to be the Vice-Chancellors of the University. Therefore, I submit that this provision providing for a panel of three to be selected by a Committee, which will in turn be selected by the Syndicate and the Chancellor ensures for the university a particular kind of independence. Some of the Members have stated that the autonomy of the University is being endangered. On the other hand, I would submit that this particular provision ensures a kind of independence more important and essential than the independence, merely from interference by Government. Now, wiih the kind of democracy that is advancing amongst us, with the rapid strides it is making, the man-in-the-street, the voter Maharaj, thinks that he is fit enough to occupy any position and that he has got the prerogative to commit more wrongs than rights When such is the position, it is incumbent on every right-thinking person to guard the portals of the university against the intrusion of politicians and to make the University the rallying point of independent thought and the temple of a few right-thinking men. The provision aims at such a kind of independence which will not be possible if the Vice-Chancellor is to be elected by the Senate, in whose composition the element of the politician is greater than the academician.

The third objection refers to Clause 8 in the Bill which relates to inspection and inquiry by Government, but similar sections are found among the other University Acts. Provision is made for Government interference and this clause is more a dead letter than otherwise. It is only when some extraordinary things happen as have happened in the Benaras University, only on such rare occasions the Government will interfere with the affairs of the University. Therefore, there need be no apprehension for retaining this clause. Government intends to have the power to inspect and inquire into the affairs of the University. but it will seldom encroach upon the powers of the University. There is what is called the traditions of the University. So far, the Universities have developed good traditions and these traditions by themselves are a guarantee against unreasonable and frequent interference on the part of Government.

Thank you, Sir.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ): అధ్యక్షా, ఈనాడు ఉస్మానియా యూనివర్శిటీ బిల్లు మీద Joint Select Committee వారు ఇచ్చిన రిపోర్టు మన ముందు ఉన్నది. దీనిని గౌ. సభ్యులు చాలా మంది చదివి, ఉపయోగించుకుని మాట్లాడా రన్న విషయము మనకు స్పష్టముగ బోధపడుచున్నది. అయితే కొంత మంది సభ్యులు ప్రజాస్వామికాన్ని గురించి కూడ ఉపన్యాసాలు చేశారు. మనము ఏ సమస్య తీసుకున్నప్పటికినీ, అవి అందుమీదట వచ్చేవిషయాలే. అందువల్ల నేను ప్రత్యేకంగా యీ రోజున సమాధానము మాత్రం చెప్ప దలచుకోలేదు. University కి సంబంధించిన బిల్లులో University విద్యా విధానము ఏ విధముగ ఉండాలి అనే దానిమీద చర్చ జరిగితే సమంజస ముగ ఉంటుంది కాని, దానికి సంబంధించనటువంటి విషయములు తీసుకుని వచ్చి ఈ వేదికమీద మాట్లాడడము సమంజసము కాదని నా అభిప్రాయము. నేను చెప్పిన దానిమీద రాజలింగంగారు Select Committee Report మీద ఇచ్చిన Minutes of Dissent ను చదువుతూ ఒకచిన్న comment చేశారు. వారు చెప్పిన దానిలో యూనివర్శిటీ administration అంతా ప్రభుత్వం చేతులలోనే ఉండాలి, దాని policies అన్నీ ప్రభుత్వమే నిర్ణయించాలి, దానికి లోబడి day-to-day administration మాత్రము యూనివర్శిటీ చేతులలో ఉండాలి అని అన్నారు. రాజలింగంగారు comment చేసిన దానిలో ఒక చిన్న పొరపాటు దొర్లిందేమో ననుకుంటున్నాను. యూనివర్శిటీయొక్క day-to-day administration

గురించి నిర్ణయము చేయవలసిన విషయములు, general గా broad policies అంటే medium of instruction ఏ విధముగా ఉండాలి, విద్యావిధానములో మనకు కావలసినటువంటిది ఏది, courses of study ఏ విధముగ చెప్పాలి, అనే టటువంటి విషయములు అన్నీ యీ ఎసెంబ్లీయే నిర్ణయించాలని మా ఉద్దేశ్యం ఎన్నటికినీ కాదు. ఇలాంటి విషయములు నిర్ణయించవలసినది Board of Studies, Board of Faculties, Academic Council. కాని ఎసెంబ్లీ మాత్రము కాదు. ఇవి వారే నిర్ణయము చేయగల సమర్థులని అంటున్నాను అందువల్ల ఆ విషయాలలోకి మన శాసనసభ పోవలెననే ఉద్దేశం మాకు లేదు. రామలింగంగారు చెన్నారెడ్డిగారు మొదలైన కాంగ్రెసువారంతా దీనిమీద మాట్లాడారు. అనేక రకాలైనటువంటి అభిప్రాయాలు వెలిబుచ్చారు. Joint Select Committee లో majority వారు అంగీకరించినటువంటి report లోని కొన్నిప్రధానవిషయాలను కేవలం ప్రతిపక్షంవారేకాకుండా కాంగ్రెసుపక్షంలో ఉన్నటువంటివారు కూడ వ్యతిరేకిస్తున్నారనేది మనకు స్పష్టంగా బోధపడు తున్నది. ఈ సందర్భంలో కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకురాదలిచాను. వాటన్నిని కూడ మంత్రిగారు జాగ్రత్తగా పరిశీలిస్తారనే ఆశ నాకు ఉన్నది. Autonomy of the University అనేది ప్రధానంగా తీసుకోవాలని చెపుతు న్నాను. ఇప్పుడు మన ముందు ఉన్న బిల్లు చూసినట్లయితే ఆ autonomy అనేది పూర్తిగా లోపించిందనే విషయం మనకు స్పష్టంగా బోధపడుతున్నది. University లు, వాటియొక్క చరిత్రను ఒక్కసారి పరిశీలించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాధాకృష్ణకమిషన్ రిపోర్టు పూర్తిగా చదివినట్లయితే మన యూనివర్సిటీలన్నీ British University ల model లోనే నిర్మింపబడినాయనే విషయం బోధపడుతుంది. మనము ఏ Universities ను అయితే model గా పెట్టుకున్నామో, అలాంటి British Universities లో ఈ నాటికి కూడ ఏ విధంగా వ్యవహారాలు నడుస్తున్నాయనేటటువంటి విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అయితే మేము దానిని ఆమోదిస్తున్నాము అనలేదు. Election system అనేది ప్రపంచంలో ఎక్కడా ఏ University లోనూ లేదని మంత్రిగారు అనేక తడవలు చెప్పారు. అది సరికాదని చెప్పడానికి మీకు British University చరిత్రలోని కొన్ని విషయాలు మీకు చదివి వినిపిస్తాను. వాటి referenees కూడ యిస్తాను. కావాలంటే మంత్రిగారు కూడ చూడవచ్చు. Commonwealth University Year Book, 1955 edition లో United Kingdom లో ఉన్నటువంటి University లు ఏ విధంగా పనిచేస్తున్నాయో broad outlines తెలియజేశారు. అవి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను.

Paragraph after pragraph చదవడానికి time లేదు కనుక ఒకటి రెండు ముఖ్య విషయాలు మాత్రమే చదువుతాను.

"The Universities of the United Kingdom are self-governing institutions. At Oxford the chief legislative body is the congregation of the teaching and administrative staffs of the University and Colleges. At Cambridge, the corresponding bodies are respectively the Regent House, the Council of the Senate and the Senate. The Chief Academic Officer at each University is the Vice-Chancellor, chosen from the heads of Colleges to hold office for 2 or 3 years, the Chancellor usually being a graduate of great public distinction elected by the graduates of the University. His office is mainly one of honour. The Colleges at Oxford and Cambridge are also self-governing and self-perpetuating bodies."

దీనినిబట్టి మనకు ఒక విషయం స్పష్టంగా బోధపడుతున్నది. అక్కడ Vice-Chancellor నియామకం కూడ election ద్వారానే జరుగుతున్నదిగాని, nomination ద్వారా జరగడంలేదు అని మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ సందర్భంలోనే ప్రధానమైన యూనివర్శిటీలు అంటే— లండన్, కేంబ్రిడ్జ యూనివర్శిటీలలో ఎట్లా ఉన్నదో మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. Cambridge Universtiy ని గురించి Encyclopaedia of Britanica లో ఉన్న విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను.

The head of the University is the Chancellor. He is a member of the University elected by the Senate for life. The Vice-Chancellor who is the head of the College is elected for one year.

అక్కడ Vice-Chancellor Election ప్రతి సంవత్సరం జరుగుతుంది.

The Senate in congregation is the legislative body. Those who have votes in it are the Chancellor, the Vice-Chancellor, Doctors of Divinity, Law, Science and Letters, Masters of Law, Surgery, Medicine etc.
దీనిని బట్టి వారు Universities ను ఏవిధంగా పూర్తిగా academic body గా నిర్మించుకుంటూ వచ్చినారో స్పష్టంగా బోధపడుతున్నది. అంతే కాదు. Universities యొక్క అధికారాలను ఎవరు స్వీకరించారనేది చూసినట్లయితే Head of the State ఈ పదవులన్నీ స్వీకరించిన ఘటన ఎక్కడలేదు. Her

Majesty The Queen ఒక్క Visitor గా మాత్రమే ఉంటుంది. ప్రతి University కి Chancellor, Pro-Chancellor (కొన్నింటికి ఉంటుంది. కొన్నింటికి ఉండదు). Vice-Chancellor, Principal మొదలైనవాళ్ళంతా ఉంటారు. వారి గౌరవంకోసం Queen ను Visitor గా పెట్టారేగాని వారికి convocation సందర్భంలో గాని, మరే సందర్భంలో గాని, అధ్యక్షత వహించడం మొదలైనటువంటివి ఏమీలేవు. అందువల్ల Visitor ను Chancellor తో పోల్చడం సరి కాదని నేను మంత్రిగారికి తెలియజేస్తున్నాను Election System అంతా discredit అయిపోయిందని చాలమంది ఉపన్యాసాలు చెప్పారు. ఆ విషయానికి నేను తరువాత వస్తాను. ఎవరి విద్యావిధానం సక్రమంగా ఉన్నదని మనం అందరం మెచ్చుకుంటున్నామో అలాంటి British University లలో ఈనాటికి కూడ Election system ఉన్నదనే ప్రధాన విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

Autonomy కి సంబంధించినంతవరకు మా మాటలలో చెపితే మంత్రి గారికి ఎగతాళిగానే ఉంటుంది. ప్రతితడవ రాధాకృష్ణన్ కమిటీ వారిని ఏదో గౌరవిస్తున్నట్లు, వారు చెప్పినవన్నీ ఈ బిల్లులో పొందుపరచినట్లు మనముందు చెప్పి అమాయకులైన రామకృష్ణరాజుగారి లాంటి వారిని మోసపుచ్చడం జరిగింది.

Radhakrishnan Commission Report page 49 లో "the respect in which the Universities of Great Britain are held is due to the freedom from Government interference which they enjoy constitutionally and actually." అని ఉన్నది. Constitutionally and actually అని రెండు ఉన్నాయి. ఈ రోజున British University లకు ఆ గౌరవం, ప్రతిష్ఠ, ప్రతిభ ఏ విధంగావచ్చినాయి అంటే—దానిలో మంత్రిగారు గాని, గవర్నరుగారు గాని, ప్రభుత్వం గాని రోజు రోజు వ్యవహారాలలోను, general గాఉండేటటువంటి విషయాలలోను జోక్యం కలుగజేసుకోకుండా, వాటిని అభివృద్ధి కానిచ్చారు. అందువల్లనే అవి ఆ స్థితిలోకి వచ్చినాయి. కాని ఇక్కడ చూచినట్లయితే మన ప్రభుత్వ విధానాలు ఆవిధంగా అవుపడడంలేదు. నిన్నగాక మొన్ననే Registrar దగ్గరనుంచి Senate సభ్యులకు వచ్చిన ఉత్తరాన్ని చూశాను. Election లాంటి విషయాలలో కూడ వారు అడగడం, మేము ఏదో బిల్లు ప్రవేశపెడుతున్నాం గనుక వాయిదా వేయండి అని చెప్పడం జరిగింది. ఇంకా అనేక విషయాలలో circulars ద్వారా అయితే నేమి, నోటిమాటలద్వారా అయితేనేమి interfere

కావడంలేదు అని చెప్పేటందుకు అవకాశం లేనటువంటివి అనేకం ఉన్నాయి. Education Policy ని గురించి చర్చించేటప్పుడు ఆ విషయాలన్నీ తీసుకోవచ్చు.

ఇంకో విషయం కూడ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. General position of the Universities ఎలా ఉండాలి అన్నప్పుడు వాటికి పూర్తిగా autonomy ఉండాలి. Autonomy గా ఉన్నప్పుడే ఆ విశ్వవిద్యాలయాలు రాణిస్తాయి. పేరుప్రతిష్ఠలు యినుమడిస్తాయి. అంతేగాని ఇప్పుడు మంత్రిగారు suggest చేసిన విధంగా ఉండేటట్లయితే యినుమడించవు అని చెపుతున్నాను.

Delhi University విషయం కూడ చెప్పారు. కొంతమంది దానిని చాల బాగా పొగిడారు. అది సరిగా లేదని నేను చెప్పను. కాని దాని విషయంలో కూడ కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకువస్తానని మాత్రం చెపుతున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో మనకు మూడు యూనివర్శిటీలు ఉన్నాయి. ఈ మూడింటికీ ఢిల్లీ పాట్రన్ వర్తింప జేయాలని మంత్రిగారికి ఎప్పుడు జ్ఞాపకం వచ్చింది ? ఢిల్లీ పాట్రన్ ఎప్పుడు అమలులోనికి వచ్చింది ? మంత్రిగారు చెప్ప గలరా ? లేకపోతే నన్ను చెప్పమంటారా ? అది 1952 లో అమలులోకి వచ్చింది. 1954 వ సంవత్సరంలో తిరుపతి యూనివర్శిటీ చట్టం చేశారు, ఆ చట్టంచేసే సందర్భంలోనే విశ్వ విద్యాలయాలన్నీ చెడిపోతున్నాయని, అన మర్థులు వీటిని నడుపుతున్నారనీ, సెనేటు నిరుపయోగంగా ఉంటున్నదని మంత్రిగారి దృష్టిలో ఉన్నట్లయితే, లేక తరువాత వైస్ ఛాన్సలర్ ఎన్నికల సందర్భంలో అయినా వారి దృష్టికి వచ్చినట్లయితే తిరుపతి యూనివర్శిటీ చట్టాన్నికూడా దాదాపు ఆంధ్ర యూనివర్శిటీ పాట్రన్‌లోనే ఎందుకు తెచ్చి నారు ? అప్పుడు మీ అభిప్రాయాలు చెబితే ఏమాత్రమూ సాగవని భయపడి నారా ? దురదృష్టవశాత్తు 1955 ఎన్నికలలో మా పార్టీవారు ఎక్కువమంది గెలవడం వలన (మీ అదృష్టమువలన గెలిచినారు అనుకోండి)

మిస్టర్ స్పీకర్ : సభ్యులు నాతో మాట్లాడవలయును.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా ! మీ ద్వారా మంత్రిగారికి చెబుతున్నాము. 1954 లో అత్యధిక సంఖ్యలో ఆంధ్ర శాసనసభలో కూర్చునివుండగా తిరుపతి యూనివర్శిటీకి ఛాన్సలరుగా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గారు ఉండాలని మేము తీర్మానం చేశాము. అది పాస్ అయినది. కాంగ్రెసు పార్టీకి మెజారిటీ వచ్చిన మరుక్షణమే చీఫ్ జస్టిస్‌ను ఛాన్స లరుగా తీసేసి, గవర్నరును ఛాన్సలరుగా పెట్టినారు. యూనివర్శిటీస్

తల్లక్రిందులై పోతున్నాయి. సెనేటు మెంబర్సు వారి విధులను సరిగా నిర్వహించలేకపోతున్నారు. కాబట్టి యీ విధానాన్ని మార్చకపోతే అభివృద్ధి అంతా ఒక్కతడవ కృంగి కూలిపోతుంది అనే భయభీతులు ఆనాడు మంత్రిగారికి ఉండివున్నట్లయితే ఛాన్సలర్ పదవిని మార్చినప్పుడు దీనినికూడా ఎందువల్ల మార్చలేదు? తిరుపతి యూనివర్శిటీ కాన్‌స్టిట్యూషను మార్చడానికి ఎందువల్ల పూనుకోలేదు? మంత్రిగారికి యీ మార్పుచేయాలనే అభిప్రాయం ఎప్పుడు కలిగింది? తిరుపతి యూనివర్శిటీ ఎలక్షను జరిగినప్పుడైనా అట్టి అభిప్రాయం కలిగిందని మంత్రిగారు చెప్పగలరా? ఎలక్షనులకు పోటీ వుంటుంది, వుండకపోతుంది. అది వేరుసంగతి. అంతగా పరిస్థితి తల్లక్రిందులైపోతుందని భయం వుంటే ఆర్డినెన్సు ఇస్యూచేసి ఏమైనా చేయకలిగినారా? అది ఏమికూడలేదు శ్రీ డి. ఎస్. రెడ్డిగారి అప్పాయింట్‌మెంటుతో యీ తలంపు వచ్చింది. వ్యక్తిగతంగా డి.ఎస్. రెడ్డిగారంటే మంత్రిగారికి ఎంతగౌరవంవుందో అంత గౌరవము మాకు, ఇక్కడవున్న సభ్యులందరికీకూడ వుంది. మాకు తక్కువగా ఉన్నదని మేము చెప్పడంలేదు. తక్కువ గౌరవం లేకుండా, ఇది ఏ సందర్భంలో వచ్చినదో తెలపడానికే నేను యీ విషయం చెబుతున్నానుతప్ప మరొకటికాదు. తిరుపతి యూనివర్శిటీలో డి ఎస్. రెడ్డిగారు ఉండాలా, గోవిందరాజులు నాయుడుగారు వుండాలా అనే సమస్య వచ్చింది నేను పేపర్లలో వచ్చిన వార్తలు చెబుతున్నాను. వినడం ఇంకా ఎక్కువే విన్నాను. చివరకు గోవిందరాజుల నాయుడుగారు అక్కడ ఉండిపోయారు. డి. ఎస్. రెడ్డిగారు ఉస్మానియా యూనివర్శిటీకి వైస్ ఛాన్సలర్‌గా వచ్చారు. వారు ఇక్కడకు రావడంతోటే తెలంగాణాలో బ్రహ్మాండమైన వ్యతిరేకత వచ్చింది.

ఆ వ్యతిరేకత పరోషియల్ ఫీలింగుతో వచ్చిందని నేను అనుకోవడం లేదు. 1952 లో డి. ఎస్. రెడ్డిగారే భగవంతంగారిని ఆహ్వానించి వైస్ ఛాన్సలర్‌గా ఏర్పాటు చేసుకున్నారు. అక్కడవుండే సెనేటు సభ్యులను, అన్నిపార్టీలవారిని సమావేశపరచి ఎవరిని వైస్ ఛాన్సలర్‌గా నియమించాలి అనేవిషయం ఆలోచించలేదు. "మాకు ఎక్కువగా మెజారిటీవుంది, వెనకాల కావలసినంత మద్దతు ఉంది, ఇంక ఎవరు ఏమిచేయగలరు" అన్నారు. రెడ్డిగారిని తీసుకువచ్చి వైస్ ఛాన్సలర్‌గా వేశారు. అప్పుడే తీవ్రమైన ఆందోళన వచ్చింది. తెలంగాణా నాయకులలో ప్రముఖులు, హోం మంత్రిగారయిన శ్రీ రంగారెడ్డిగారు జోక్యం కలుగజేసికొని, మీకు ఏమీ ఆందోళన అక్కరలేదు, నేను న్యాయం కలుగజేస్తాను, ఎన్నికలు జరిపిస్తాను అని ప్రజలకు వాగ్దానం చేశారు.

The Home Minister however observed that in regard to the appointment of the Vice-Chancellor of

the Osmania University, it is difficult for him to agree to this suggestion. He felt that in view of the statement made by him previously that an election would be held for filling the post of the Vice-Chancellor of the Osmania University as soon as the University Charter is revised, it is desirable to have an election after the new Act came into force.

ఇప్పుడు విద్యామంత్రిగారు ఎలక్షను లేకుండా చేయాలని తెచ్చిన సూచనను ఆనాడు శ్రీ రంగా రెడ్డిగారు దీనిని అంగీకరించడం నావల్లకాదు అని ఖచ్చితంగాచెప్పారు. వారి ధర్మం వారు నెరవేర్చారు. కాబినట్ డిసిషన్‌ను కాదని వారు మాత్రం ఏమిచేయగలరు? వారికి ఇష్టంలేకపోయినాసరే కాబినట్ డిసిషన్‌కు అంగీకరించక తప్పదు. అప్పుడు వ్యతిరేకంగావున్న రామకృష్ణరాజు గారు ఇప్పుడు వ్యతిరేకంగా ఓటు చేస్తారా ? అది వారి ఇష్టం. వారి పార్టీ వ్యవహారం, అనుకూలంగా చేయవచ్చు, చేయకపోనూవచ్చు. మాకు అనుకూలంగా ఓటుచేయమని చెప్పవలసిన అవసరం మాకుకూడా లేదు.

తెలంగాణాప్రాంత ప్రముఖ నాయకులంతా దీనిని గురించి మాట్లాడినారు. శ్రీ రాజలింగంగారు మాట్లాడినారు. బలపరచినారా ? లేదు. హోం మంత్రి రంగారెడ్డిగారు నేను అంగీకరించడంలేదు అని ఖచ్చితంగా చెప్పారు. తరువాత అంగీకరించాను అంటారనుకోండి, కాబినట్ డిసిషను కనుక అంగీకరించి వుంటారు. చెన్నారెడ్డిగారు వ్యతిరేకతను వ్యక్తంచేశారు. ఎక్బోటేగారి అభిప్రాయాలుకూడ అట్లాగే ఉన్నాయి.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : ఎట్లా ఉన్నాయి ? వారు ఎన్నికకు అనుకూలంగా ఉన్నారా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: చెప్పమంటారా ?

మిస్టర్ స్పీకర్ : వారు ఇప్పుడు సభలో లేరుకదా.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : వారు సభలో ఇప్పుడు లేరు కనుక స్పీకరు గారు చెప్పవద్దంటున్నారు కాబట్టి చెప్పను.

రంగారెడ్డిగారి opinion ఈ విధంగా వుంది—

"He felt that in view of the statement made by him previously that an election would be held for filling the post of the Vice-Chancellor of the Osmania University as soon as the University Charter is revised, it is desirable to have an election after the new Act came into force."

శ్రీ రంగారెడ్డిగారి దగ్గరనుంచి అందరూ కూడ ఉస్మానియా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ పదవికి ఎన్నికలుజరిపించాలని చెప్పినారని తెలియజేయడానికే మీకు చదివి వినించుతున్నాను. ఎలక్షన్ పద్ధతిని రద్దుచేసే సందర్భంలో ఒక్క ఉస్మానియా యూనివర్శిటీకే అది వర్తింపజేసినట్లయితే మేము ఒప్పుకోము అని అక్కడివారంతా రంగారెడ్డిగారు సయితం పట్టుపట్టడం వలన, ఆంధ్ర, తిరుపతి యూనివర్శిటీలలో వుండే పద్ధతిని కూడా మార్చుతున్నారు. విద్యావేత్తలందరి బ్లెస్సింగ్స్ కూడ దీనికి ఉన్నాయని చెబుతున్నారు. 1952 లో ఢిల్లీలో ప్రవేశపెట్టిన పద్ధతిని తెచ్చి ఇక్కడ పెడుతున్నామని, దానికి అందరు అంగీకరిస్తున్నారని దీంట్లో వ్రాశారు. ఎక్స్పర్ట్స్ కమిటీని నియమించాము, వారుకూడా ఆమోదించారని చెబుతున్నారు. మేను అది కూడ విచారణచేశాము. ఎక్స్పర్ట్స్ చెప్పినది మా మినిట్ ఆఫ్ డిస్సెంట్ లో వ్రాసి వారికి అందజేశాము.

"They did not express their agreement with the provisions made in this Bill. Dr. V. S. Krishna pointed out that a nominated Vice-Chancellor may not be able to secure the confidence of the Senate in which case it will be embarrassing for him to carry on the administration. Dr. Govindarajulu suggested the Madras pattern. So also Sri Chinnappa Reddi and Sri L. Subba Rao, experienced educationists and members of the Syndicate suggested election system.

ఎవరినెవరయితే మనం ఎక్స్పర్ట్స్‌గా ఎంచి పిలిపించామో వారుమాత్రం యీ సిస్టమ్‌ను అంగీకరించడంలేదు. ఆంధ్ర యూనివర్శిటీ సెనేటులో శ్రీ టి.వి. రాఘవులుగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, అప్పారావుగారు మొదలయినవారు ఉన్నారు. వీరిని మనం ఎన్నుకొని పంపించినాము. అందులో శ్రీ రాఘవులుగారు చెప్పింది మీకు చదివి వినిపించినట్లయితే బాగా విపులంగా తెలుస్తుందని చదువుతున్నాను.

"Why could not there be elected Vice-Chancellors in the other Universities also ? That is also uniformity. Supposing we are having a nominated Vice-Chancellor. We know how it affected the people and students of the Telangana area. In Andhra also why should we take this upon us. I cannot understand why the Chancellor should intervene at two stages. There should be nothing like regimentation in the name of uniformity.

శ్రీ టి. వి. రాఘవులు (కొవ్వూరు-రిజర్వుడ్) : అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు సెనేటు ప్రొసీడింగ్స్ చదివి వినిపించుతున్నారు. ఆ ప్రొసీడింగ్స్ కన్‌సరన్డ్ మెంబర్స్‌కు పంపించబడి, కన్‌ఫరం అయినవి కావు. వెర్బాటం తీసుకున్న ప్రొసీడింగ్స్ కావు వారు జాగ్రత్తగా పరిశీలించినట్లయితే ఆ ప్రొసీడింగ్స్ లోనే వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఆఫీషియల్‌గా తీర్మానం మువ్ చేస్తే దానిని వ్యతిరేకరించారని ఉన్నది. ఆ ప్రొసీడింగ్స్ తీసుకొని చదవటం సరైన విధానం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఆ ప్రొసీడింగ్స్ సరికాకపోతే తిరిగి పంపించి కరక్టు చేయించుకోవచ్చును. నేను వారికి అడ్డం రాను. Vice-Chancellor ఎట్లా రావాలి అనే విషయంలో

"I am in favour of a panel being submitted directly by the Syndicate and the panel should consist of the names of persons who are actively connected with the University." అని రాఘవులుగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : వారందరి అభిప్రాయాలు ఎందుకు? మీ అభిప్రాయాలు చెప్పండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : విద్యావేత్తలుగా సెనేటులో కూర్చున్న వారి అభిప్రాయాలు చెబుతున్నాను. మన సభ్యులు ఇక్కడ ఏమి చెప్పారనే విషయంలోకి నేను పోవడం లేదు. శ్రీ ఆంథోనిరెడ్డిగారు కూడ మాకు వైస్-ఛాన్సలర్ ఎన్నిక పద్ధతే వుండాలి కాని నామినేషన్ పద్ధతి అక్కరలేదని ఆంధ్ర యూనివర్శిటీలో ఓటుచేసి వచ్చారు. మనదగ్గర వున్నవారి అభిప్రాయాలను తీసుకున్నప్పటికీ కూడ దీనికి వ్యతిరేకం ఉన్నట్లు స్పష్టం అవుతున్నది. ప్రధానముగా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ నియామకంలో గాని, యూనివర్శిటీ నిర్మాణం విషయంలో కాని కొన్ని ప్రధానమైన విషయాలను, స్థానిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనవలసి యున్నది. స్థానిక పరిస్థితులు అంటే ఏమిటి? దీనికి రంగారెడ్డిగారు వ్యతిరేకంగా చెప్పారు. ప్రజలంతా ఎన్నికలు కావాలని కోరుతున్నారని శ్రీ చెన్నారెడ్డిగారు చెప్పారు. తెలంగాణా సభ్యులంతా కూడా అదే చెప్పారు. అందరి అభిప్రాయాలను తిరస్కరించి యీ విధంగా ఎందుకు తెస్తున్నారో నాకు బోధపడడం లేదు.

ప్రస్తుతపు బిల్లు విషయంలో Experts Committeeలో వున్న వారిలో మాజీ విద్యామంత్రి, ప్రస్తుత విద్యామంత్రి వీరిద్దరూతప్ప మిగిలినవారెవరు అంగీక

రించినట్లు ఏమీ చెప్పబడివుండలేదు. అలాంటప్పుడు అంతా మనలను బలపర్చు తున్నారు అని చెప్పడం ఎంతమాత్రం సరిగాదని మంత్రిగారి దృష్టికి తీసుకవస్తు న్నాను. ఇక ఛాన్సలర్, వైస్-ఛాన్సలర్, ప్రో-ఛాన్సలర్ పదవులను గురించి చెప్పారు. ప్రో-ఛాన్సలర్ అక్కర్లేదు—ఏమీ అధికారంలేదు అని వాళ్ళు చెప్పారు. ఏమీ అధికారంలేనివారి పేరు ఎందుకుచెప్పారో నాకు అర్థంకావడం లేదు. ఇటువంటివే కొన్ని చిన్నచిన్న విషయాలు యీ బిల్లులో ఉన్నాయి. ఇక ఛాన్సలర్ విషయమేమిటి? ఛాన్సలర్ ఎన్నిక ద్వారా రావడానికి వీలు వున్నది. ముఖ్యంగా విదేశాలలోని విశ్వవిద్యాలయాలలో ఛాన్సలర్ ఎన్నిక కాబడుతున్నాడు. ఆ విశ్వవిద్యాలయాలలో విద్యావేత్తఅయినవారే ఛాన్సలర్ కాబడుతున్నారు. Head of the State ను ఛాన్సలరుగా నియమించుకొనే ఘటనలు మనకు అసలు అవుపడనే అవుపడవు.

ఇక వైస్-ఛాన్సలర్ గురించి యోచించినపుడు యూనివర్శిటీస్ యొక్క growth ను కూడా దృష్టిలో పెట్టుకోవలసివస్తుంది. మన యూని వర్శిటీస్ యొక్క development ను పరిశీలించినప్పుడు 1904 వ సంవత్సర ములో కొన్ని ఛార్టర్సు మన యూనివర్శిటీస్‌కు తయారుజేశారు. ఆ ఛార్ట ర్సులో 20% మాత్రం ఎలక్షనుకు పెట్టి, మిగిలినవన్నీ నామినేషన్స్‌కుమాత్రం అట్టే పెట్టారు. ఈ సందర్భంలో చాలామంది జాతీయోద్యమం ద్వారా కౌన్సిల్సులో ప్రవేశించి తీవ్రమైన మార్పులు తీసుకరావాలి, ప్రజాస్వామి కాన్ని సృష్టించాలి అనుకొన్నారు. ఆ సందర్భంలోనే చాలా యూనివర్శిటీల యొక్క కాన్స్టిట్యూషన్సును మార్చి దానిలో ప్రజాస్వామ్యంయొక్క సూత్రాలు వారికి చేతనైనంతవరకు చొప్పించడంజరిగింది. ఆ విషయం మంత్రి గారికి జ్ఞాపకం ఉండేఉంటుంది.

1923 నుండి 1928 వరకు ఈ Universities యొక్క Constitutions అన్నీ progressive direction లో మార్చడం జరిగింది. అప్పుడే సెనేటులో ఎక్కువమంది విద్యావేత్తలను ప్రవేశపెట్టి ఎలక్షన్ సిస్టమ్ అనేది ప్రధానంగా తీసుకరావడం జరిగింది. ఇప్పుడు మనముందున్న బిల్లును పరిశీలిస్తుంటే కనీసం 54 సంవత్సరాలు వెనక్కు తీసుకవెళ్ళడానికి విద్యాశాఖా మంత్రిగారు ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తుంది. 1904 సంత్సరంలో 20% మాత్రం ఎలక్షను అని వుంటే యిప్పుడు దాదాపు 30% దింట్లో నామినేషన్సుగా పెట్టారు. రాధా కృష్ణ కమిషన్ రిపోర్టులో 120 మందికి 6 గురిని మాత్రమే నామినేట్ చేయాలని చెప్పారు. రాధాకృష్ణ కమిషన్ రిపోర్టేగాకుండా యింకేయితర సూత్రాల ప్రకారం చూసినప్పటికీ దీనిని విద్యావేత్తలందరు క్రోడీకరించి పెట్టారనే విధంగా చెప్పడం పొరబాటే అవుతుందని నాకు అనిపిస్తున్నది.

ఇందులో తెలిపిన నామినేషన్ సిస్టమ్ వలన దారుణమైన పరిస్థితులు ఏర్పడతాయని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. 1904 వ సంవత్సరంలో ఈ నామినేషన్ సిస్టమ్‌ను ఆధారం చేసుకొని యూనివర్శిటీస్ అన్నీ **communal minded**గా తయారైనవని 'రాధాకృష్ణ కమిషన్ రిపోర్టు' చదివితే బోధ పడుతుంది. ఆ విధంగా దుష్ఫలితాలను కలిగించే వాటన్నింటినీ తొలగించ డానికి 1925 వ సంవత్సరం వరకు జాతీయవాదు లందరు తీవ్రమైన కృషి చేశారు. ఆ రోజుల్లో విశ్వవిద్యాలయ నిర్మాణమంతా అభివృద్ధిపథంలో సాగింది. ఆ తరువాత నే వెనక్కు మళ్ళడం ప్రారంభమైనదని మనవిచేస్తున్నాను.

తరువాత మాటిమాటికీ బెనారస్ యూనివర్శిటీని ఉదహరించడం జరుగు తున్నది. బెనారస్ యూనివర్శిటీలో జరిగిందిఏమిటి ? అక్కడ ఈనాడు మారిన పరిస్థితులకు గల కారణములేమిటి ? ఈ విషయాలన్నీ కూడా రాధాకృష్ణన్ కమిషన్ రిపోర్టులో ఖచ్చితంగా చెప్పారు. బెనారెస్ యూనివర్సిటీలో ఈ రోజున ఎలక్షనుపద్ధతి తక్కువగాను నామినేషను పద్ధతి ఎక్కువగాను ఉన్నది. అందువలన ఎవరైతే ఛాన్సలరుగా వస్తున్నారో వారే తమకు కావలసినవారిని నామినేట్ చేసుకోవడంజరుగుతున్నది. డోనర్స్ కాకుండా వారి రిప్రజెంటేటివ్స్‌ను కూడ నామినేట్ చేస్తున్నారు. అందువలన విద్యావేత్తలనుండి వచ్చేవారిసంఖ్య తగ్గిపోవడం జరుగుతున్నది. ఎప్పుడైతే **non-academic element** యిందులో ప్రవేశించిందో, అప్పటినుండే బెనారెస్ యూనివర్సిటీకి యీ దుర్గతి పట్టింది. అంతేగాని ఎలక్షను సిస్టంవల్ల మాత్రం కాదని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఏ విషయం చెప్పవలసివచ్చినా — 1952 లో వచ్చిన ఢిల్లీ యూనివర్శిటీగురించి చెబుతారేగాని, మొదటినుండి చక్కగా పనిచేస్తూ 1928 సంవత్సరంలో **Constitution** మార్చినటువంటి మద్రాసు యూనివర్శిటీ గురించి ఎందుకు చెప్పరో నాకు బోధపడడంలేదు. మద్రాసు యూనివర్శిటీ వ్యవహారాలలో ఎప్పుడైనా ఒడుదుడుకులు వచ్చిన ఘటనలు ఎవరైనా చూపించగలరా ? ఆ తరువాత ఏర్పడిన ఆంధ్ర యూనివర్శిటీలో అటువంటి సంఘటనలు ఎప్పుడైనా ఏర్పడ్డాయా? ఈ రెండింటిని వదిలి ఏవిషయంవచ్చినా 'చూడండి ఢిల్లీ యూనివర్శిటీ ఎంత బ్రహ్మాండంగా వున్నదో' అని మంత్రిగారు చెబుతున్నారు. ఢిల్లీ యూనివర్శిటీకి **affiliated colleges** కు సంబంధాలు ఏ విధంగా వుండాలి అనేవిషయంలో కీచులాడుకుని యూనివర్శిటీ వ్యవహా రాలను ఎంత చక్కగా నడపడానికి అవకాశముందో అంతచక్కగా నడపలేక పోయారు. దీనిని నేను 'రాధాకృష్ణ కమిషన్ రిపోర్టు' నుంచి ఉదహరించగలను. బెనారస్ హిందూ యూనివర్శిటీ వ్యవహారాలను ఆధారం చేసుకొని, అన్ని

చట్టాలను ప్రజాస్వామిక పద్ధతులకు వ్యతిరేకంగా తయారుచేయడం ఎంత మాత్రం సమంజసం కాదు.

ఇక వైస్ ఛాన్సలరును నామినేట్ చేయడంలోను, యితర విషయాల లోను, గవర్నరుకు పూర్తి అధికారం యివ్వడం జరిగింది. 45, 47 క్లాజులలో చూచినట్లయితే - గవర్నరుకు 'వీటో' అధికారంకూడ యిచ్చేసినట్లు కనబడు తున్నది. మనకందరికీ తెలుసు. గవర్నరు ఎక్కడా విద్యావేత్తగాను, ఛాన్సలరుగాను రావడం లేదు. Head of the State గా వస్తున్నాడు పైగా దీంట్లో కాబినెట్‌కు ఎంత అధికారం వుంటుందో ఖచ్చితంగా చెప్పబడలేదు కాబినెట్ ప్రమేయమేమీ లేకుండా గవర్నరు తనంతట తాను నియమించరు. నేను ఏ ఒక వ్యక్తిగురించీ చెప్పడం లేదు. ఒకరు మంచి విద్యావేత్త అయి వుండవచ్చు, కాకపోవచ్చు అది వేరే విషయం ఆంధ్రదేశంలోని పరిస్థితు లన్నీ చూసుకొని, ఆలోచించి, ఆయనంతట ఆయన నడవగలడనే నమ్మకం నాకు మాత్రం లేదు యూనివర్సిటీ చేసే తీర్మానాలు, statements అన్నీ 'వీటో' చేసే అధికారం గవర్నరుద్వారా కాబినెట్‌కు సంక్రమిస్తాయన్న మాట సెనేట్‌ను తనంతట తాను తీర్మానాలు చేసుకోలేని దుస్థితిలో పెట్టి, 'యూనివర్సిటీకి నేను అటానమీ నిస్తున్నాను.' అనే విధంగా చెప్పడం సరికాదు. ఈ విషయం మేము సెలెక్టు కమిటీలో వారి దృష్టికి తీసుకువచ్చాం. 1904 వ సంవత్సరం నుండి మన యూనివర్సిటీలను అభివృద్ధి కానివ్వకుండా, ప్రజాస్వామ్య పంథాలో నడువ నివ్వకుండా బ్రిటిషు ప్రభుత్వం అడ్డుపడుతూ వచ్చింది దానిని అప్పుడు మనం ఎదుర్కొనలేక పోయాం. మనకు ఏమీ అధికారం లేదు ఈనాడు మనకు పరిపూర్ణమైన స్వతంత్ర ముంది. కాని ఈనాడుకూడ మనం శాసనసభలో కూర్చుని యిలాంటి సంకెళ్ళనే తిరిగి యూనివర్సిటీలకు బిగిస్తున్నామంటే అందుకు సంతోషించవలసిన పనిలేదు. 'ప్రజాస్వామ్యం', 'ప్రజాస్వామ్యం' అని మాటలు చెప్పడం కాదు కావలసింది పోనీ, యూనివర్సిటీ అటానమీని కాపాడడానికి మనం నిలబడుతున్నామా ? అంటే అదికూడ లేదు.

మరొక్క విషయం చెప్పి ముగిస్తాను. ఈనాడు విశ్వవిద్యాలయాలలో బోధనాభాషగా ఏది ఉండాలి అనే ప్రధాన సమస్య ఉంది. మేము ఏదయినా సూచిస్తే 'అదంతా యూనివర్సిటీ నిర్ణయించుకోవాలి' అంటారు మనమంతా ప్రజలచే ఎన్నుకొనబడి శాసనసభలో కూర్చున్నాం. విశ్వవిద్యాలయాలలో బోధనాభాషను నిర్ణయించే హక్కు మనకు పూర్తిగా ఉంది. దాని ప్రకారం వారు నడుచుకోవాలి. ఈ విధంగా సూచించినప్పుడు 'అమ్మయ్యో! యూనివర్సిటీ వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకోము' అంటున్నారు. అదిచేసే తీర్మానా

లన్నీ వమ్ముచేయడానికేమో provisions ఏర్పాటు చేసుకోవడమున్నూ, 'బోధనాభాష విషయంలోమాత్రం ఐక్యం కలుగజేసుకోము' అనడం హాస్యాస్పదంగా ఉంది. విశ్వవిద్యాలయాలలో ఫలానా భాష బోధనాభాషగా ఉండాలి, ఫలానా కాలేజీలలో ఉర్దూ ప్రవేశబెట్టి, దానిద్వారా నేర్చుకొనడానికి అవకాశం కల్పించాలి- అనేది policy గా పెట్టుకొని declare చేయడానికి మనకు ఆస్కారము, ఆధారం, అవసరముకూడా వున్నదని మంత్రివర్గం దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ సందర్భంలో యింకొక వాదనకూడా వస్తున్నది. తెలుగు ప్రవేశ బెడితే standards అన్నీ ఒక్కతడవ కూలిపోతాయి. మనకు వచ్చిన reputation అంతా వమ్మైఅయిపోతుందట.

ఈ వాదమేమిటో అర్థంకావడం లేదు. పైగా ఆ విధంగా చేయడం సాధ్యంకాదనే అభిప్రాయాన్నికూడ తెలుపుతున్నారు.

ఉస్మానియా యూనివర్శిటీలో ఉర్దూ బోధనాభాషగా పెట్టి, ఇంజనీరింగ్, మెడికల్ సబ్జక్ట్సు వారు బోధించినారు. అయితే ఎంతవరకు జయప్రదమయ్యారు అనేది వేరేవిషయం. వారు చేయలేకపోతే ఈ రోజున మనం చేయవలసిన అవసరం ఉంది. అంతేకాదు. ఆ తరువాతవచ్చిన రామకృష్ణరావుగారి ప్రభుత్వం ఆ డైరెక్షన్‌లోనే వురోగమించడానికి పూనుకుంది. ఆ తరువాత కర్నూలులో మనమంతా "రాష్ట్రవ్యవహారాలన్నీ తెలుగులో వుండా"లని తీర్మానాలుకూడా చేశాము. హైదరాబాదుకు వచ్చేవ్పటికి అవన్నీ ఏ చిత్తుకాగితాల బుట్టల్లో నిద్ర పోతున్నయో తెలియడంలేదు.

ఎందువల్ల ఇది చేయలేదు? మాతృభాష అయిన తెలుగును బోధనాభాషగా చేసినట్లయిన standard పడిపోతుందని ఏ విధంగా చెప్పగలరు? విశ్వవిద్యాలయాలలోని విద్యావేత్తలు ఒకే "గ్రూప్"లో ఆలోచించడంవల్ల ప్రజల సమస్యలతో వారికి పూర్తిగా సంబంధంలేని కారణంచేత వారు ఆ విధంగా చెప్పవచ్చు. ఇలాంటి విషయంలో జోక్యం కలిగించుకొని correct చేయవలసిన బాధ్యత మనమీద ఉన్నది. మన బాధ్యతను మనం నిర్వర్తించకుండా, యూనివర్శిటీవారు ఏదో అడ్డుపడుతున్నారని కాని, వారు అంగీకరించడంలేదని కాని చెప్పడం ఏమాత్రం సరికాదని నేను అభిప్రాయపడుతున్నాను. Universities' Grants Committee నుంచి తమకు sanction వచ్చినట్లు మంత్రిగారు చెబుతున్నారు. ఆ sanction వచ్చిందా? రాలేదని నా బాధ. ఎందువల్లనంటే ఆ letter మాకు చదివి వినిపించారు. దానిలో "మీరు యింత తొందరగా permission ఇవ్వండి అంటే మే మేమీ చెప్పలేము" అని చెప్పారు. "నేషనల్ కాడెట్స్"కు సెనేట్‌లో సభ్యత్వం అక్కరలేదన్నారు.

ప్రభుత్వం తరఫునుండి ఏ Education Department Secretary గారో ఉంటే సరిపోతుంది. మీయొక్క department heads ను అందులోనికి పంపవలసిన అవసరం లేదని కూడ చెప్పారు. వైస్-ఛాన్సలర్ ఎన్నిక ఏ విధంగా ఉండాలనే విషయంలో వారేమీ commit కాలేదు. ఏ ఒక్క విద్యావేత్త అయినా ఈ విధంగా దీనిని ఉంచాలని చెప్పినవారు ఉన్నారా ? రాధాకృష్ణన్ కమిటీ రిపోర్టును వారు గౌరవించారా ? దానిని కూడ waste paper గానే వారు treat చేశారు. విద్యాభివృద్ధినిగురించి ఆ కమిటీ వారనేక సూచనలు చేశారు. మనం యిన్ని సంవత్సరాలనుంచి శాసనసభలో కూర్చుంటున్నాము. కాని ప్రభుత్వం ఇంతవరకు ఆ విషయాలను చర్చించి మనయొక్క విధానం ఇది అని నిర్ణయం చేయలేదు. రాధాకృష్ణపండితులు ఈ నాడు ఢిల్లీ విశ్వ విద్యాలయానికి వైస్-ఛాన్సలర్ గా ఉన్నారంటే దాని Constitution ను అంగీకరించే ఉండాలి, లేనిచో ఎలా ఉంటారనే తర్కిందులు వాదం విద్యా మంత్రిగారు చేయడం నాకు ఏమీ అర్థంకావడంలేదు. రాధాకృష్ణగారు ఆంధ్ర, కాశీ విశ్వవిద్యాలయాలకు వైస్-ఛాన్సలర్ గా పనిచేశారు. ఆ యా చోట్ల ఉన్నప్పుడు వాటి విధానాలను అంగీకరించారు. ఈ రకంగా వాదన చేస్తే ఏమీ లాభంలేదు. ఇప్పుడు మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉస్మానియా విశ్వ విద్యాలయ చట్టం తెలంగాణా ప్రజల భావాలకు అనుగుణ్యంగాగాని, అక్కడి విద్యావేత్తలను తృప్తిపరిచేదిగాగాని లేదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎన్నిక పద్ధతిని రద్దుపరచి నామినేషన్ విధానాన్ని ప్రవేశపెట్టడానికి అక్కడి ఏ విద్యావేత్తా కూడ అంగీక రించలేదు. తిరుపతి విశ్వవిద్యాలయంవారు అంగీకరించలేదు. ఎవ్వరు అంగీకరించని చట్టాన్ని, ఈ రోజున మీకు majority ఉందని pass చేస్తే; ఈ Act జీవితం 1963 వ సంవత్సరంతో సమాప్తం. ఈ మాట ఖాయమని చెబుతున్నాను.

*శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా ! శ్రీ పిల్లలమర్రి వెంకటే శ్వర్లుగారితో సహా ఈ బిల్లుపై ఇంతవరకు 20 మంది సభ్యులు మాట్లాడారు. ఈ బిల్లులోని అన్ని విషయాలపైన కూలంకషంగా చర్చ జరిపారు. వ్యతిరేకిం చినవారు వ్యతిరేకించారు. అంగీకరించినవారు అంగీకరించారు. ప్రతిపక్షంవారు వ్యతిరేకించాలి గనుక వ్యతిరేకించారు. మా పక్షంలోనివారు కొందరు వ్యతిరేకిస్తూ మాట్లాడాలనుకొన్నారు గనుక ఆవిధంగా మాట్లాడారు. స్వార్థం ఉండికాదు ఆ విధంగా చేసినది. విశ్వవిద్యాలయాల బాగును యోచనచేసి, విద్యార్థులందరు బాగుపడాలనే అభిప్రాయంతోనే మంత్రివర్గం ఈ మూడు విశ్వ

విద్యాలయాల ఉపాధ్యాయుల సంఘాన్ని ఏర్పాటుచేసి వారి అభిప్రాయాలను కూడ పూర్తిగా విమర్శన చేసుకొని ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించింది. నేను ఈ విషయాన్ని ఇదివరకు మనవి చేశాను, నేడుకూడా చెప్పాను. కానీ దురదృష్టవశాత్తూ, విషయాలు పూర్తిగా తెలియచెప్పకుండా "మినిట్ ఆఫ్ డిస్సెంట్" వ్రాస్తూ ప్రతిపక్షసభ్యులు Dr. V. S. కృష్ణాగారి అభిప్రాయాలని quote చేస్తూ వాటిని యథాతథంగా చెప్పక, కత్తిరించివేశారు. అవి వారి అభిప్రాయాలు కావనీ; కేవలం చర్చల సందర్భంలో వెల్లడించిన కొన్ని విషయాలు మాత్రమేననియు మనవి చేస్తున్నాను ప్రతిపక్షంవారు ఏవిధంగా వేశారో నాకు తెలియదు. కాని ఆయన చెప్పింది :

"Dr. V. S. Krishna observed that the Vice-Chancellor is the key figure in the administration of the University, and that it is desirable that he is appointed in a calm atmosphere, so that he may concentrate his mind on the efficient administration of the University. He also explained the difficulties that have to be faced by the Senate. He felt that if the method of election is followed, (not selection, Sir) there is the danger of the Senate and other bodies in the University being split into two rival groups and a political atmosphere being injected therein, which may not bequite conducive to the smooth running of the administration. At the same time. there are also some drawbacks in the method of nomination. A nominated Vice-Chancellor may not be able to secure the confidence of the Senate in which case it will be very embarrassing to him to carry on the administration. It was, therefore, suggested (please note, Sir) that some kind of adjustment may be made between the two extreme courses mentioned above." The language is very clear, Sir.

అందుచే ఈ పద్ధతిలో విశ్వవిద్యాలయంతో సంబంధంలేకుండా ఉన్న వారు; నిష్పక్షపాతముగా అభిప్రాయాలు వెలిబుచ్చే వీరు యోచించి విద్యావేత్తలయిన ముగ్గురు పెద్దల పేర్లను ఛాన్సలరుకు పంపితే, దానిలోనుండి ఒకరిని ఛాన్సలర్ ఆహ్వానించి "మీరు విశ్వవిద్యాలయానికి వైస్ - ఛాన్సలరుగా ఉంటే ఆ University బాగుపడుతుందని మాకు నమ్మకంఉంది, గనుక మీరు ఉపాధ్యాయులుగా ఉండవలసిం"దని చెబుతారు ఢిల్లీ యూనివర్శిటీ పద్ధతి ఇది. అలాగే మేము దీనిని తయారు చేశాము. ఇది nominated పద్ధతిమాత్రం కాదని నేను మనవిచేస్తున్నాను. వి. యస్. కృష్ణాగారు చెప్పిన కొన్నివాక్యా

లను తీసుకొని minute of dissent వ్రాయడంలో ప్రతిపక్షం పూర్తి న్యాయం చేయలేదని మనవిచేస్తున్నాను. అదేపద్ధతిలో గోవిందరాజులు నాయుడుగారు ఏమి చెప్పారంటే:

"Sri Govindarajulu observed that in some of the older Universities certain traditions have been built up because most of them are Residential Universities."

ఆ పద్ధతి తెలియకపోతే దానిని తెలుసుకోవాలి. రెసిడెన్షియల్ యూనివర్శిటీలు కాశీ మొదలైనవి; ఆంధ్ర, మద్రాసు, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా "అఫిలియేటింగ్" యూనివర్సిటీలు; అన్నామలై టీచింగ్ యూనివర్శిటీ. ఈ విధంగా మూడు పద్ధతులుగా ఉన్నాయి విశ్వవిద్యాలయాలు. ఆయన ఏదో ఒక Residential University ని గురించి చెప్పిన అక్కడ అది

"The local professors and other staff elected the Vice-Cnancellor according to the conventions laid down; but such conventions have not yet been established in the new Universities." (No conventions have been established, Sir.) "It is difficult to follow that method here. He suggested that the Madras pattern might be considered by the Committee."

Please note, Sir. We did consider it. We took into consideration all that. He said before deciding the Present methed of appointment of Vic-Chancellor.

ఇది ఇంగ్లీషు. స్పష్టమైనభాషలో వ్రాశారు. వారుకూడా స్పష్టమైన భాషలోనే చెప్పారనుకొంటున్నాను. ఆ కమిటీలో ఎవరెవరు ఏమి చేప్పారో, అవన్నీ చర్చించుకొన్నాం. ఆఖరున ఒక నిర్ణయానికి వచ్చాము. ఈ నియమావళి అందరికీకూడా పంపించాం. ఒక్కరూ 'డిస్సెంట్' వ్రాయలేదు; ఏకీభవించారనేభావించాలి. దానినే మీ ముందు పెట్టాము. ఆ "మినిట్ ఆఫ్ డిస్సెంట్"లో ఈ విధంగా కత్తిరించిపెట్టడం ధర్మంకాదని మనవి చేస్తున్నాను. మొత్తం విషయాలన్నీ చర్చించిన మీదటనే ఈ విధంగా చేశాము. రాధాకృష్ణ కమిటీ రిపోర్టును గురించి ప్రతిపక్షంవారే కాకుండా; అనుభవజ్ఞులు కొంతకాలం administration లో ఉన్న చెన్నారెడ్డిగారు కూడా ఏవో చెప్పేశారు. డాక్టర్ రాధాకృష్ణగారు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఎన్నికై ఉపాధ్యతులుగా వచ్చారు. తరువాత వారే బెనారస్ యూనివర్సిటీలో ఉండిన విషయంకూడా తెలుసు. వారే ఒక report వ్రాశారనికూడా మనకందరికి తెలుసు. శ్రీ రామకృష్ణరాజుగారు తెలియచేసి-ట్లు' ఆయనే ఈనాడు ఢిల్లీ యూనివర్శిటీకి visitor గా ఉన్నారు. గతసంవత్సరం డాక్టర్ వి. కె. ఆర్. వి. రావుగారిని

ఈ పద్ధతిలోనే appoint చేశారు వారు. రాధాకృష్ణ పండితులు ఒకరి influence కి లోబడిఉండే మనిషా? ప్రముఖ విద్యావేత్తగా, అనుభవం గడించిన ఉపాధ్యాయులుగా ఈ విశ్వవిద్యాలయాల విషయంలో report వ్రాశారుకదా! ఈనాడు వారే ఈ పద్ధతిని అవలంబించి, ఉపాధ్యాయుని నియమించేరు. అంతే; వారికి ఇష్టం లేకపోతే చేస్తారా ఈ పనిని? కాలం మారిపోతోంది, దేశంలో అనేక మార్పులు వస్తున్నాయి, రోజురోజుకూ మార్పులు వస్తున్నాయి. ఈ మార్పుల దృష్ట్యా, అనుభవాలను చూచి అవసరాలను బట్టి ఏది మంచిదిగా ఉంటే ఆ విధంగా మన విధానాలను మార్చుకోవచ్చు

1950 సంవత్సరంలో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నేను ఏదో మాట్లాడానని, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, సత్యనారాయణగారు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఏదేదో చెప్పారు అది కూడా నేను చూశాను. ఆ speech అంతా చదవక ఒక వాక్యం మాత్రం చదివేరువారు. రాఘవులుగారి విషయంలో కూడ అలాగే వారు కోట్ చేశారు. రాధాకృష్ణ పండితుని రిపోర్టు చూశారుగదా. వారే ఈ నాడు అభిప్రాయం ఎందుకు మార్చుకొన్నారు అంటే నేను ఏమిచెప్పగలను? పరిస్థితుల అనుభవమునుబట్టి మార్చుకొని ఉండవచ్చును. రాధాకృష్ణ పండితులు ప్రభుత్వ ఒత్తిడివల్ల అభిప్రాయాన్ని మార్చుకొనేవారు కారుగదా! ఆయన ప్రముఖ విద్యావేత్త. ఇక్కడి ఒత్తిడివల్ల మార్పులు వస్తున్నాయని శ్రీ చెన్నారెడ్డిగారు అన్నారు మనుష్యుల ఒత్తిడవల్ల కాదు కాని ఒక ఒత్తిడి మాత్రం ఉంది నాపైన. అదే అంతర్వాణి. ప్రజల లక్ష్యాలకు, అభిప్రాయాలకు అనుగుణంగానే, ఏ మార్పు అయినా మేము చేస్తున్నాం. ఆ విషయంలో మాత్రం మా అంతర్వాణి ఒత్తిడి తప్పకుండా ఉందని మళ్ళీ మనవి చేస్తున్నాను ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే ఈ రోజున ఈ మార్పులను ఈ మంత్రివర్గం ఆలోచించి, తర్కించి—(వితర్కించి మాత్రం కాదు) ఏకగ్రీవ నిర్ణయాలు చేసింది.

ఈ నిర్ణయాలు చేసేముందు experts opinion తీసుకొన్నాం. ఆ తరువాత Inter University Board, అధ్యక్షులు శ్రీ దేశముఖ్‌గారికి కూడ పంపాము "త్వరగా ఈ బిల్లు శాసనం కావాలి. ఇక్కడ ఏదో ప్రమాదం సంభవిస్తోంది" అని ఇక్కడివారు అంటూంటే త్వరగా పరిశీలించి పంపమన్నాం. ఆ కమిటీ Chairman మాత్రం బాగా పరిశీలించి విస్పష్టమైన అభిప్రాయాన్ని యిచ్చారు. వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు అనుమానాస్పదమైన అభిప్రాయాన్ని వ్యక్తీకరించలేదు. ఇక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని ఎన్నికగురించి నేను సెలక్టు కమిటీ స్టేజీలోనే చెప్పినాను. మళ్లీ ఆ విషయాలు యిప్పుడు మనవిచేస్తున్నాను. నేను శ్రీ దేశముఖ్‌గారిని కలిసి వారితో చర్చించాను. కొన్ని విషయాలు మార్చడానికి సాధ్యం కాకపోవచ్చు, మాకు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి అని చెప్పాను. డబ్బు యిచ్చే మెంబర్ల

విషయంలో 25 వేలు యిచ్చేవారిని ఉంచాలని నేను చెప్పాను. ఇంకా ఎన్నో చర్చించాం. వారుచేసిన సూచనప్రకారం, 8 వేలు, 10 వేలు donars తీసివేశాము, 25 వేల రూపాయలు యిచ్చేవారు ముందుకు వస్తే దానివల్ల విశ్వవిద్యాలయాలకు ఆర్థికంగా లాభం ఉంటుంది, అందుచేత ఆ క్లాజు ఉంచాం. ఈ చర్చ అంతా అయిన తరువాత శ్రీ దేశముఖ్ "అసలైన main point మార్చినారు. వైస్ ఛాన్సలర్‌కు ఎన్నిక పద్ధతి తీసివేసినారు ఢిల్లీ పద్ధతి చాల విజయవంతంగా ఉంది. అలా మార్చడం నాకు చాలా సంతోషం" అన్నారు.

ఇలాగే ప్రముఖ విద్యావేత్తల ను consult చేసిన తరువాతనే ఈ నిర్ణయానికి వచ్చాం. విద్యావేత్తల్ని అడిగినారా అంటే ఇంతకంటె విద్యావేత్తలు ఎవరు కావాలి ? అంతర్విశ్వవిశ్వవిద్యాలయాల స్థాయిలో, మాట్లాడినటువంటి గోపాలకృష్ణయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగార్లు చెప్పినదే వేదమని నమ్మమంటే నేను ఎలా నమ్మగలను ? భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు వారికి నచ్చలేదు. ఇక్కడ విశ్వవిద్యాలయాలలో ఏమి జరుగుతున్నదో పూర్తిగా తెలుసుకోకుండా వారు అంతర్విశ్వవిద్యాలయాల సంగతి మాట్లాడారు. అయితే వెంకటేశ్వర్లుగారికి కమ్యూనిస్టుపార్టీ మీద నమ్మకమున్నప్పటికీ బ్రిటిష్ విశ్వవిద్యాలయాల గురించి మాట్లాడారు. నేను ఇదివరలోనే, మనవిచేసినట్లుగా, మంచి అనేది ప్రపంచంలో ఎక్కడ ఉన్నాసరే దానిని గ్రహించవలసిందే! ఆ బ్రిటిష్ విశ్వవిద్యాలయాల గురించి ప్రస్తావిస్తూ ఛాన్సలర్, వైస్-ఛాన్సలర్ల నిర్వచనాల గురించి ఎన్‌సైక్లోపేడియా చూచామని వెంకటేశ్వర్లుగారు అన్నారు. విజిటర్ అంటే, ఛాన్సలర్ కాదని అన్నారు. ఇంకా ఏవేవో చెప్పారు. అసలు విషయాలు సరిగా అర్థం చేసుకోకుండా, దేనిని refer చేసినా లాభం లేదు. ఢిల్లీ యూనివర్సిటీలో రాధాకృష్ణ పండితున్ని విజిటర్ అనే అంటారు. ఆయన ఆ యూనివర్సిటీకి అధ్యక్షులుగా ఉన్న సంగతి మన కందరకు తెలిసిందే! అటువంటప్పుడు విజిటర్ అంటే, ఛాన్సలర్ కాదా ? ఈనాడు క్రొత్తగా వెంకటేశ్వర్లుగారివద్ద నేర్చుకో వలసి వస్తోందా ?" బ్రిటిష్ రాణిని గురించి చెప్పారు. ఈ విధంగానైన రాణిని రికగ్నైజ్ చేశారు. సంతోషం. వీటి అన్నిటినిబట్టి చూస్తే అసలు విషయాలు తెలుసుకోకుండా ఏదో మాట్లాడినట్లుగా అవుపిస్తోంది. మనదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లోనే మంచి ఉన్నప్పుడు, అంతర్విశ్వవిద్యాలయాలవరకు వెళ్ళవలసిన పని ఏముంది ? ఇతర దేశాల యూనివర్సిటీల గురించి మాట్లాడినప్పుడు రష్యాలో నున్నవాటిని గురించి ఎందుకు మాట్లాడరు ? వారి పార్టీకి నమ్మకం ఉన్న దేశం కదాఅది ? రష్యాలో విశ్వవిద్యాలయాలను ఎలా నడుపుతున్నారో వారిని చెప్పమనండి. విశ్వవిద్యాలయాలవరకు అక్కరలేదు - విద్యాలయాల

సంగతి చూస్తే చాలు. నేను విన్నంతలో మామూలు విద్యాలయాలకు కూడా పోలీసు పర్యవేక్షణ ఉంటుంది.

*Sri P. Sundarayya*: Absolutely wrong.

*Sri S. B. P. Pattabhi Rama Rao*: It is not wrong, Sir......

*Sri P. Sundarayya*: I challenge. Can you prove it?

*Sri S. B. P. Pattabhirama Rao*: Yes. You please verify it.

*Sri P. Sundarayya*: Don't bring unnecessarily other countries into discussion.

*Sri N. Sanjeeva Reddy*: Whatever it is, when he is talking about England nobody is upset. Why should you get upset when he is talking about Russia? You should not be the champion of Russia alone.

*Sri P. Sundarayya*: I am not upset by the slanders of Sri Pattabhi Rama Rao or the Chief Minister.

*Sri N. Sanjeeva Reddy*: You are the champion of Russia! You don't consider yourself as the champion of Russia. Everybody has a right to speak about Russia as-much as you have a right to speak about England.

*Sri P. Sundarayya*: Just like you have a right to slander any country you like.

*Sri N. Sanjeeva Reddy*: You think yours is an honest version and the only truthful version. We do not accept that version at all. I do not accept.

*Sri P. Sundarayya*: I am not saying that. It is only the Chief Minister who says that his is a truthful version.

*Sri S. B. P. Pattabhirama Rao*: I am sorry, Sir, the Leader of the Opposition......

*Mr. Speaker*: Yes, he has protested.

*Sri S.B.P. Pattabhirama Rao:* It is not a question of protest, Sir. A member of the staff of the Andhra University had gone to Russia with a party......

*Sri N. Sanjeeva Reddy:* You need not go into that now.

*Sri S. B. P Pattabhirama Rao*: He has told me, and this is subject to vei fication. Let him verify and say.

(*Interruption from Opposition Benches*)

*Sri S B. P. Pattabhirama Rao*: It is not a question of slander at all. It is a question of fact.

అంతర్విశ్వవిద్యాలయాలను గురించి చెప్పినప్పుడు అన్ని దేశాల గురించి చెప్పాలి. ప్రత్యేకంగా ఏదో కత్తిరించి చెవితేచాలదు బ్రిటిష్ విశ్వవిద్యాలయాలను గురించి వారు సరిగా చెప్పలేదని చెబుతున్నాను. మరల చెబుతున్నాను. ఈ నిర్ణయాలను మేము చేసేముందు రాధాకృష్ణ పండితుల రిపోర్టుతోసహా చాలాదూరం పరిశీలన చేశాం, డాక్టరు దేశముఖ్ గార్ని consult చేశాము. దేశంలో ఉన్న experts అనేకమందితో ఆలోచించే, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో యిప్పుడు జరుగుతున్న పద్ధతి మంచిదని అనుకొని మూడు విశ్వవిద్యాలయాలలోను దానిని పెడుతున్నాం. ఈ పద్ధతిలో ఉపాధ్యాయుని పదవికి ఎన్నిక ఉండదు. దీనివల్ల విశ్వవిద్యాలయాల స్థాయి పెరుగుతుందన్న ఉద్దేశ్యంతోనే ఈ మార్పు చేస్తున్నాం. స్థాయి తగ్గించాలనే ఉద్దేశ్యం మాకులేదు. ఎన్నికల యొక్క మెరిట్సు, డీ మెరిట్సు గత సమావేశములోనే విపులంగా మనవి చేశాను. అందుచేత నామినేషన్ లేకుండ, ఎన్నికలేకుండా, మధ్యేమార్గంలో ఉపాధ్యాయుని నియామకం జరుపుటకు ఏర్పాటుచేశాం. ఉపాధ్యాయుని గురించి యింతవరకు మనవిచేశాను.

తరువాత "సిండికేట్‌లోను, సెనేట్‌లోను నామినేషన్సే ఎక్కువ అవుతున్నాయి ఎక్సు-అఫీషియోస్‌ను ఎక్కువగా వేస్తున్నారు. అని కూడ అన్నారు. Ex-officios ఎంతమంది ఉన్నారో ఒకసారి ఆలోచించండి. రాష్ట్రి విద్యా కార్యకలాపాలతో ప్రత్యక్షంగా సంబంధం ఉన్న డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రిక్షన్‌ను Senate లో వేశారు? ఆయనను వేయడం తప్పా? అలాగే State Education Secretary ని వేశారు. అలాగే Finance Secretary ని వేశారు. యూనివర్శిటీయొక్క ఆర్థిక విషయాలు తెలుసుకొని, అవసరమైతే సలహాలను యివ్వడానికి వీలుగా ఉండేలాగ, ఆయన ఉన్నారు. ఈ ముగ్గుర్ని వేయమని,

యూనివర్శిటీ ఉపాధ్యాయులే కోరారు. వీరిని Ex-officios గా వేయడంలో తప్పేముందో నాకు తెలియడంలేదు. అలాగే Heads of the Departments లో మెడికల్ side నుంచి D. M. S. ను వేయమని చెబితే వేశాము. ఇలా వీరు Senate లో ఉండడం అనేది గత చరిత్రలోని విషయమే! అందువల్ల వీరు ఎక్సు అఫీషియోస్‌గా ఉండడంవల్ల విశ్వవిద్యాలయాలకు మేలే జరుగుతుంది గాని కీడేమీ లేదని మనవిచేస్తున్నాను. ఇక నామినేషన్సు. ఈ పద్ధతి ఇండియాలో ఉన్నటువంటి ప్రతి యూనివర్శిటీలోనూ, ఏదో ఒక రూపములో ఉంటూనే ఉంది. ఒక మహా విద్వాంసుడు ఉంటారు. ఆయనకు ఎలక్షన్సులో పోటీ చేయ డానికి యిష్టం ఉండదు. అటువంటి వారి సలహాలవల్ల, విద్యాస్థాయి, యూని వర్శిటీ స్థాయి పెరుగుతుంది అన్న నమ్మకం ఉన్నప్పుడు నామినేషన్ చేయడం అవసరం. వైస్ ఛాన్సలర్ రికమెండ్ చేస్తే ఛాన్సలర్ nominate చేస్తారు.

ప్రభుత్వం nominate చేసినట్లయితే, ప్రభుత్వం చేసినదనే విమర్శ రావచ్చు, ఛాన్సలర్‌కు particular interest ఏమి ఉంటుంది? నిన్న శ్రీ కూర్మయ్యగారు వారి సహజ ధోరణిలో ఏవేవో మాట్లాడేశారు, నాకు అందులో కొంత అర్థం కూడ కాలేదు. షెడ్యూల్డు కేస్టులకు, ట్రైబ్సుకు స్థానాలు యిచ్చారు. Backward Class కు, హరిజనులకు యివ్వలేదన్నారు. ఈ నామినేషన్ పద్ధతి అంటూ ఒకటి ఉంటే ఆ కులాల్లో పెద్దవాడు ఎవడైనా ఉన్నట్టయితే తీసుకోవ డానికి వీలు ఉంటుంది. అలా తీసుకొంటే తప్పు ఏముందో నాకు అర్థం కావడంలేదు. "రాఘవులు గారు యూనివర్శిటీలో బాగా పనిచేస్తున్నారు. ఆయన ఉండడం అవసరమని" వైస్-ఛాన్సలర్ రికమెండు చేస్తే, ఛాన్సలర్ ఆయనను nominate చేశారు. అలా చేయడంలో తప్పు ఏముంది? ఈ రోజున Government కు రెండు capacities ఉన్నాయి. ఆయన మొదట గవర్నరు. రెండు ఛాన్సలర్ capacities లో ఎవర్ని అయినా సలహాలు అడగవచ్చు. ఆ సలహా మిమ్మల్ని అడగవచ్చు, ఇంకో మంత్రినీ అడగవచ్చు. అలా సలహా అడిగినప్పుడు, సలహా యివ్వకుండా నిరాకరించడం ఎట్లా? సలహా యిచ్చినంత మాత్రాన ప్రభుత్వం యొక్క ఇన్‌ఫ్లుయెన్సు ఉంటుందని భావించడం పొరపాటు. ప్రభుత్వం యొక్క ఇన్‌ఫ్లుయెన్సు ఉంటుందని శ్రీ వెంకటేశ్వర్లుగారు సెలవిచ్చారు.

విశ్వవిద్యాలయాలలో బోధనా భాష మార్చవలసిన అవసరంవుందని కొందరు చెప్పారు. దానికి మేమూ అంగీకరిస్తున్నాం. విదేశ భాష ఉండాలని ఎవరూ కోరటములేదు. కాని ఆంధ్రవిద్యార్థులు డాక్టర్లుగాగాని, ఇంజనీర్లుగాగాని, శాస్త్రజ్ఞులుగాగాని ప్రపంచంలో ఎంతో ప్రఖ్యాతి పొందుతున్నారు. పెద్దపరీక్ష లకు వెళ్లటానికి విదేశాలలో చదవటానికి common language లేకపోతే ఇబ్బంది కల్గుతుంది. కేవలం ప్రాంతీయ భాషలతో చదువుకోవటంవల్ల ఉన్నతస్థాయికి విద్యాభ్యాసంకోసం యితరప్రాంతాలకు, దేశాలకు వెళ్లటానికి వీలులేకుండా

పోతుంది. తెలుగును బోధనాభాషగా తీసుకురమ్మని గౌరవసభ్యులు కొందరు కోరినా విద్యావేత్తలు దానికి ప్రస్తుతం అంగీకరించటంలేదు. శ్రీ దేశముఖ్ చేసిన ప్రకటన నాల్గు రోజుల క్రిందటనే గౌరవ సభ్యులందరు పత్రికలలో చదివి వుంటారు. ఏ విధంగానైనా సరే ఈ issue ను విశ్వవిద్యాలయాలలో force చేయమని చెబుతున్న సభ్యులే మరో ప్రక్క nominations ద్వారా ప్రభుత్వం విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో ఎక్కువ జోక్యం కల్గించుకొంటారని చెబుతున్నారు

శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారు students కు ఎందుకు Senate లో ప్రాతినిధ్యం ఇవ్వకూడదని ప్రశ్నించారు. పరీక్షలకు వెళ్ళేవారికి ఆధిపత్యం ఇచ్చే అధికారం ఏ యూనివర్శిటీలో వున్నదో నాకు తెలియదు. ఈ ప్రపంచంలో.

శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగ్గారం): Ex-students కు ఇవ్వవచ్చుకదా !

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: Ex-students అనే పదానికి అర్థమే లేదు. అది అలా వుంచండి. మొత్తంమీద కొన్ని నామినేషన్స్ Senate కు Syndicate కు వుండాలనే నిశ్చయించాము. అన్ని యూనివర్శిటీలలో వున్నాయి. వైస్ ఛాన్సలర్ రికమండ్ చేసినమీదట ఛాన్సెలర్ నామినేట్ చేస్తారు. ఆ విషయాలన్నీ వారికే వదిలివేయటం మంచిదిగా భావించాము.

'ఎకడమిక్‌కంటె నాన్ ఎకడమిక్ ఎక్కువగా వుండటం వల్లనే బెనారెస్ యూనివర్శిటీలో అల్లరులు జరిగాయేమో అనేది పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారి వూహాగానం. దానిని బట్టి ప్రతిపక్ష సభ్యులు లక్ష్మణస్వామి మొదలియార్ రిపోర్టు చదువకుండానే ప్రసంగిస్తున్నట్లు తోస్తున్నది. ఆ రిపోర్టులో ఆ విశ్వవిద్యాలయంలో వున్న teacher-politicians అది చెడిపోవడానికి కారణం అని తెల్పబడింది దానిపై ఇండియా ప్రభుత్వం ఒక ఆర్డినెన్సు జారీచేసి. తరువాత బిల్లు తెచ్చి కంట్రోలు చేయటానికి ప్రయత్నించటం జరిగింది. మొత్తంమీద ఈ politician-teachers యొక్క పాత్రయే విఘాతానికి దేశంలో ground gain చేసింది. కేవలం ఆ కారణం వల్లనే academic element తగ్గిస్తామని మేము అనటంలేదుకాని నాన్-ఎకడమిక్ element కూడా వుండాలనే మేము భావిస్తున్నాము. పంచాయితీ ప్రెసిడెంటుగా వున్నంతమాత్రమున అతడు విశ్వ విద్యాలయాలలో వుండడానికి అర్హుడు కాదని చెప్పటం మంచిదికాదు. వ్యవసాయంమీద గొప్పగా మాట్లాడేవారు పల్లె ప్రాంతాలలో అనేకమంది వున్నారు. అటువంటి వారిలో కొంతమందికి అవకాశమివ్వటం అవసరమని నేను భావిస్తున్నాను, ముందు తీసివేసి తరువాత ప్రొ ఛాన్సలర్‌ను తీసుకురావటం జరిగిందని కొందరు చెప్పారు. ఆయనకు ఇదివరకుకంటే powers తగ్గించాము.

He acts in place of Chancellor when Chancellor is away. Convocation నిర్ణయించిన పిదప ఛాన్సలర్ కు ఏదైనా ఇబ్బంది కలిగి వెళ్ళలేని పరిస్థితిలో దానిలో Pro - Chancellor act చేస్తారు. దక్షిణాదిలో, కేరళలో కూడా ఈ Pro-Chancellor పదవివుంది. ఛాన్సలర్ - ప్రో ఛాన్సలర్ వైస్ ఛాన్సలర్ ఈ విధంగా వుండడం క్రమపద్ధతి కనిపిస్తుంది. ఛాన్సలర్ 5 సం. లు అనారోగ్య కారణంగా కాని, లేదా మరో కారణంవల్ల కాని ఆ 5 సం. లు ప్రో ఛాన్సలర్ కీ అధికారాలు ఇస్తారేమో అన్న విపరీత భావాన్ని రత్నసభాపతిగారు వెలిబుచ్చారు. "శుభం పలకరా మంకెన్నా" అంటే ఏదో అనే ధోరణి మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ చెన్నారెడ్డిగారు గతంలో అధికారంలో వున్న రోజుల్లో మంచి కార్యాలు కూడా చేసివుంటారని వూహించటంవల్ల వారేదో గొప్పగా మాట్లాడుతారని ఆశించాను. కాని గత 5 సంవత్సరాల నుండి కూడా విశ్వవిద్యాలయ పునర్నిర్మాణాన్ని గురించి వారు ఆలోచించినట్లు వారి ప్రసంగంవల్ల తెలియటంలేదు. "ఈ విశ్వవిద్యాలయాన్ని ఎలా పైకి తీసుకురావాలి ? కేంద్రం పట్టునుండి ఎలా విడిపించాలి ?" అని వారు ఏం ప్రయత్నించారో నాకు తెలియదుగాని పని మాత్రం ఏమీ జరుగలేదు. వారి ప్రసంగం వేడిని పుట్టించింది కాని విజ్ఞానాన్ని పుట్టించలేదు. కాంగ్రెస్ గౌరవ ప్రతిష్టల గురించికూడా వారు మాట్లాడారు. మాలో ఒకరు గనుక వారికి ఆ హక్కువుంది. మా అందరి లక్ష్యం కూడా అదే అని మనవిచేస్తున్నాను.

మొత్తం మీద చెన్నారెడ్డిగారి ప్రసంగం ఆగ్రహం, దూషణ, తిరస్కార ధోరణిలో వుంది గాని constructive గా ఏది జరిపితే మంచిగా వుంటుందో తెల్పేదిగా లేదేమోనని నా అభిప్రాయం.

ఒత్తిడి వల్ల విద్యామంత్రిగారు ఇలా చేసివుంటారని వారు చెప్పారు. క్రమశిక్షణకు అలవాటుపడ్డవారం కనుక మేము ఒకచోట కూర్చుని మంచి అని నిర్ణయించుకొన్న దానిని గట్టిగా చేయటానికి పూనుకొంటున్నాము అది వారికి కష్టంగా వుండవచ్చు. గతంలో వారికి అలవాటేమో గాని వత్తిడినిబట్టి పనిచేసే అలవాటు మాకు లేదు. కాంగ్రెస్ గౌరవ ప్రతిష్ఠలను పెంచాలనే అభిప్రాయంతోనే మేము, మా ముఖ్యమంత్రి పనిచేస్తున్నాను. ప్రజాభిప్రాయాన్ని స్వీకరించి, ప్రజాశ్రేయస్సుకోరే మేము ప్రతి పనీ అట్లే చేస్తున్నాం. వారు నా గురించి జాలి వెలిబుచ్చారంటే నాకు భారతము గుర్తుకువచ్చి 'ధృతరాష్ట్రి కౌగిలి' స్ఫురణకు వస్తున్నది. ఏదైనా ఆయన వుపన్యాసం అంతా విన్నాక ఆయనగురించి నేను ఒక్కటే అనుకొంటున్నాను, "అయ్యో పాపం పసివాడే" అని.

ఇప్పుడు అంతకంటె నేను మనవిచేసే దేమీ లేదు. ఈ విషయాలన్నీ కూలంకషంగా చర్చించబడినాయి. ఇంకా ఏమైన మార్పులు కావలసివస్తే Clause by Clause వెళ్ళేటప్పుడు ఏమైనా 1-2 అవసరమైతే చూస్తాము. ఒకటి అవసరంగా కన్పించినది. అది కూడా మనవిచేశాను Senate లో Educationists తక్కువై పోయినారేమో, Professors ఎక్కువవుంటే బాగుంటుందేమో, కీ కు తగ్గించారని ఇరుపక్షాలనుంచి విమర్శ వచ్చినది. మరల వివరంగా ఆ Clause వచ్చినపుడు చూచి పరిశీలనచేస్తాం. ఇంతకంటే హెచ్చుగా మనవిచేసేదేమీ లేదు. ఈ సమయంలో ఈ విషయాలన్ని కూడా మరల తమరు చర్చకు తీసుకు వచ్చినపుడు - Clause by Clause వివరంగా చెబుతాను. తమరు నాకీ అవకాశం, వ్యవధి యిచ్చినందుకు కృతజ్ఞత తెల్పుతున్నాను. యీ సభవారు 20-30 మంది సభ్యులు ఎంతో చక్కగా చర్చించినందుకు వారందరితో నేను ఏకీభవించినా, ఏకీభవించలేకపోయినా కొందరు తప్ప అంతా జాగ్రత్తగా విశ్వవిద్యాలయము యీ విధంగా వుండాలనే అభిప్రాయముకూడా చెప్పారు. వారి వారి దృక్పథాలు కూడా వెల్లడించారు. వారందరికి నా ధన్యవాదా లర్పిస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, నేను మరల దీనిని Joint Select Committee కి recommit చేయాలని amendment పంపించాను. ఇదివరకు జరిగిన Select Committee పరిపూర్ణంగా విచారించడానికి అవకాశము లేకపోయింది. అందువల్ల మరల నూతన దృక్పథంతో ఆలోచించగలిగినటువంటి ఒక కమిటీని వేయగల్గితే యీ యూనివర్సిటీయొక్క గౌరవాన్ని, స్థాయిని పెంచగల్గుతామనే ఆశ వున్నది. అందువల్ల నేను దానిని re-committal కు పంపించమని చెప్పుచున్నాను.

*శ్రీ కె. ఎల్. నరసింహారావు : ఇది Select Committee stage దాటిన తర్వాత శాసనసభలో ప్రవేశమై వికృతరూపం దాల్చింది. సభ్యులు ఏవైనా un-democratic provisions ను వ్యతిరేకించినా వాటిని దృష్టిలో పెట్టుకోకుండా, ఇంకా ప్రో-వైస్ ఛాన్సలర్ ను, ప్రొఫెసర్లను తగ్గించడమనేటటువంటి విషయములు వున్నవి కాబట్టి యీ బిల్లును re-commit చేయాలని కోరుచున్నాను.

మిస్టర్ స్పీకర్ : యీ re-commit చేయాలనేటటువంటి దానిని voice vote కు పెట్టుతాను.

*Mr. Speaker* : The question is:

"That the Bill as reported by the Select Committee be recommitted, with instructions to the Select

Committee to make some particular or an additional provision in the Bill."

The motion was negatived

A poll was demanded and the House divided.

Ayes: 34 Noes: 78

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

"That the Osmania University Bill, 1958 (as reported by the Joint Select Committee) be read a second time."

The motion was adopted.

*Mr. Speaker:* The House stands adjourned till 9 A. M. tomorrow.

*The House then adjourned till Nine of the Clock n Friday, the 28th November, 1958.*